ప్రజాశక్తి
గురువారం 22 డిసెంబర్ 2022 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

ఆశాజనకంగా మిర్చి ధరలు

రాయలసీమ నుంచి గుంటూరుకు కొత్త సరుకు
త్వరలో ఉమ్మడి గుంటూరు, ప్రకాశం మిర్చి వచ్చే అవకాశం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు మిర్చి యార్డులో ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. గత వారం రోజులుగా జరుగుతున్న క్రయ విక్రయాల్లో రాయలసీమ ప్రాంతం నుంచి కొత్త సరుకు వస్తోంది. గత సీజన్‌కు చెందిన మిర్చి నిల్వలు కోల్డ్ స్టోరేజీల్లో ఉన్న వాటిల్లో రోజు యార్డుకు 15 వేల నుంచి 20 వేల బస్తాల వరకు వస్తున్నాయి. కొత్త సరుకు 10 నుంచి 15 వేల బస్తాలు వస్తున్నాయి. బుధవారం 39,869 బస్తాలు రాగా 38,810 బస్తాలు అమ్ముడు పోయాయి. పాత నిల్వలతో కలిపి యార్డులో 12,510 బస్తాలు నిల్వ ఉన్నాయి. నాన్ ఎసి కామన్ వెరయిటీ కనిష్ట ధర క్వింటాలు రూ.9 వేలు ఉండగా గరిష్ట ధర రూ.26 వేలుగా వచ్చిందని అధికారులు తెలిపారు. నాన్ ఎసి స్పెషల్ వెరయిటీ తేజ కనిష్ట ధర రూ.9 వేలు,. గరిష్ట ధర రూ.24 వేలు, బాడిగ కనిష్ట ధర రూ.11,300, గరిష్ఠ ధర రూ.27,500 పలికింది. దేవదారు డీలక్సు గరిష్ట ధర రూ. 26 వేలు పలికింది. అలాగే ఎసి కామన్ వెరయిటీ సగటు కనిష్ట ధర రూ.10 వేలు, గరిష్ఠ ధర రూ.25,500, స్పెషల్ వెరయిటీ తేజ కనిష్ట ధర రూ.10 వేలు, గరిష్ట ధర రూ.22 వేలు, బాడిగ కనిష్ఠ ధర రూ.20,200, గరిష్ఠ ధర రూ.25 వేలు లభించింది. తెల్లకాయలు కనిష్ఠ ధర రూ.5 వేలు గరిష్ఠ రూ.12వేలు లభించినట్టు అధికారులు తెలిపారు. అలాగే కొన్ని వెరయిటీలు క్వింటాలు రూ.30 వేల వరకు లభించాయని చెబుతున్నారు. గత వారం ధరలు కొంత తగ్గినట్టు కన్పించినా మళ్లీ పుంజుకున్నాయి. విదేశాల నుంచి ఆర్డర్లు లేకపోయినా ఇతర రాష్ట్రాల నుంచి డెమెస్టిక్ అవసరాల కోసం ఆర్డర్లు రావడం వల్ల ధరలు మళ్లీ పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. కొత్త కాయలు ఎక్కువగా కర్నూలు నుంచి వస్తున్నాయి. గత వారం కడప,అనంతపురం నుంచి, బళ్లారి నుంచి కూడా తక్కువగా వచ్చాయి. గత వారం కన్నా ఈ వారం మొత్తం అన్ని రకాలకు క్వింటాలుకు వెయ్యి నుంచి రూ. 2 వేల వరకు పెరిగాయి. తేజ, బాడిగ,కొత్తవి 2043 రకం ధరలు భారీగా పెరుగుతున్నాయి. 2043 రకం కొంత సరుకు గరిష్టంగా రూ.38 వేల వరకు పలికింది. కొత్త మిర్చికి సంబంధించి వివిధ రకాల మిర్చి ధరలు ఇలా



2 లో



యడవల్లి దళితుల భూమి దున్నుతున్న దడాల సుబ్బారావు తదితరులు

యడవల్లి భూముల్లో ఎర్రజెండాలు

భూమైనా ఇవ్వండి.. న్యాయమైనా చేయండి..
దుక్కి దున్ని విత్తులు నాటిన దళిత రైతులు
మద్దతుగా కదిలిన ప్రజాసంఘాలు
2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని డిమాండ్

ప్రజాశక్తి - చిలకలూరిపేట

మా భూములు మాకు కావాలి.. 2013 భూ సేకరణ చట్టం అమలు చేయాలి... లేకుంటే మాకు సముచితమైన న్యాయం చేయండని అని దళిత రైతులు, మహిళా రైతులు బుధవారం తమ భూముల్లో వ్యవసాయాన్ని ప్రారంభించారు. వివిధ ప్రజా సంఘాలు, కెవిపిఎస్ మరియు వ్యవసాయ కార్మిక సంఘం, రైతు, కౌలురైతు సంఘం ఆధ్వర్యంలో యడవల్లి దళిత రైతులు భూముల్లోకి గ్రామం నుండి ఎర్రజెండాలు చేపట్టి ప్రదర్శనగా వెళ్లారు. ప్రభుత్వం తమ సమస్య పరిష్కరించాలని నినదించారు. లేకుంటే ఆందోళన బాట పడతామని ప్రతిన పూనారు. అరుణారుణమైన భూమిని దుక్కి దున్ని విత్తులు

2 లో



ప్రదర్శనగా భూముల్లోకి వెళుతున్న నాయకులు, రైతులు

ముగ్గురు అధికారులకు షోకాజ్ నోటీసులు

ఇద్దరు వాలంటరీల తొలగింపునకు ఆదేశాలు

రైతు భరోసా నిధుల దుర్వినియోగంపై చర్యలు

2లో

పిటిషనర్‌కు భద్రత కల్పించండి

నరసరావు పేట మసీదు నిర్వహణ కేసులో

హైకోర్టు ఆదేశం

2లో



డివైఎఫ్‌ఐ జిల్లా కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి చిత్రపటానికి వినతి పత్రం ఇస్తున్న నాయకులు

ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షలకు వయోపరిమితి పెంచాలి

డివైఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి డి రామన్న

ప్రజాశక్తి - గుంటూరు

ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షకు వయోపరిమితి ఐదు సంవత్సరాలు పెంచాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి డి రామన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గుంటూరు బ్రాడీపేటలో సంఘం జిల్లా కార్యాలయం వద్ద యువజన, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసనలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా కనీసం అభ్యర్థుల వయోపరిమితి పెంపు గురించి తీపి కబురు చెప్పాలని కోరుతూ ముఖ్యమంత్రి వై.యస్. జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జి.రామన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థుల వినతిపట్ల ఇంత నిర్లక్ష్య వైఖరి సరైనది కాదన్నారు. వారు అడుగుతున్న వయోపరిమితి వల్ల రాష్ట్ర ఖజానాపై ఎటువంటి భారం లేదన్నారు. గత 15 రోజుల నుండి అనేక రూపాల్లో అందోళన నిర్వహిస్తున్న కనీసం స్పందించక పోవడం సరికాదన్నారు. ఆధికారంలోకి రాక ముందు సంవత్సరానికి 6వేల పోస్టుల పోలీస్ శాఖలో భర్తీ చేస్తానని చెప్పి, నేడు మాట తప్పి 4సంవత్సరాల తర్వాత నోటిఫికేషన్ ప్రకటించారని, దానిలో కూడా

2 లో

స్టాఫ్‌వేర్ గందరగోళం

బదిలీల పరిశీలనలో ఉపాధ్యాయుల దరఖాస్తులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉమ్మడి గుంటూరు జిల్లాలో పాఠశాల ఉపాధ్యాయుల బదిలీలకు దరఖాస్తుల పరిశీలన చురుగ్గా జరుగుతోంది. విద్యాశాఖ అధికారులు వీటిపై కసరత్తు చేస్తున్నారు. ఈనెల 26 కల్లా బదిలీకి అర్హత కలిగిన సీనియారిటీ జాబితాలను రూపొందిస్తారని తెలిసింది. తరువాత బదిలీ ప్రదేశం కోరుకునే అవకాశం కల్పిస్తారు. ఖాళీలను ఆన్‌లైన్‌లో చూపుతారు. ఇప్పటి వరకు 4 వేల మందికి పైగా బదిలీకి దరఖాస్తు చేసుకున్నట్టు తెలిసింది. టీచర్ల సమాచార నిధి (టీచర్ ఇన్‌ఫర్ మెషన్ సిస్టమ్) నమోదులో చోటుచేసుకున్న కొన్ని తప్పులు ఉపాధ్యాయులకు ఇబ్బందికరంగా మారాయి. ప్రధానంగా బదిలీల ప్రక్రియకు సంబంధించి రూపొందించిన స్టాఫ్టవేర్ చాలా గందరగోళంగా మారింది. ఉపాధ్యాయులు ఒకే రోజు పదోన్నతి పొంది ఒకే రోజు విధుల్లో చేరినా వేర్వేరు ప్రాంతాల్లో పనిచేస్తుండగా వారికి సంబంధిత స్టేషన్ కేటాయింపుల్లో తప్పులు దొర్లాయి. సర్వీసు పాయింట్స్‌కు సంబంధించి ఉద్యోగంలో చేరిన నాటికి ఆరు నెలలు ముందు, ఆరు నెలల తరువాత కాలాన్ని పరిగణలోకి తీసుకోవడం లేదని తెలిసింది. ఆరు నెలల నిబంధన వల్ల ఎక్కువగా పాయింట్స్ తగ్గుతున్నాయని ఉపాధ్యాయులు వాపోతున్నారు. బదిలీల్లో కీలకంగా ఉన్న ఫ్రాక్షన్ పాయింట్స్‌పై గందరగోళం నెలకొంది. ప్రధానోపాధ్యాయులకు రూపొందించిన రోస్టర్ పాయింట్ల అంశంపై కూడా వారిలో అసంతృప్తి వ్యక్తం అవుతుంది. బదిలీలకు సంబంధించి ఇచ్చిన ఉత్తర్వులు లోపభూయిష్టంగా ఉన్నాయని, నిబంధనలు తమ దరఖాస్తులకు అవరోధంగా ఉన్నాయని తెలిపారు. ఉపాధ్యాయుల సర్వీసు రికార్డులో ఉన్నసమాచారానికి, టీచర్ల సమాచార నిధిలో ఉన్న సమాచారానికి పొంతన లేదని కొంత మంది వాపోతున్నారు. కొందరు ఉపాధ్యాయుల పుట్టిన తేదీలు, సర్వీసులో ప్రవేశించిన

2 లో



మాట్లాడుతున్న పాశం రామారావు

పంట నష్టం పై కాకి లెక్కలు వద్దు

-33శాతం నష్టపోయిన పొలాలే పరిగణనలోకి తీసుకోవటం సరికాదు
-సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

ప్రజాశక్తి - తెనాలి

ఇటీవల సంభవించిన తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంట నష్టాన్ని ప్రభుత్వం కాకి లెక్కలతో దాటవేసే ధోరణి ప్రదర్శించటం సరైంది కాదని, కచ్చితమైన అంచనాలతో రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు డిమాండ్ చేశారు. స్థానిక చెంచుపేటలోని ప్రజాసంఘాల కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పంట నష్టం అంచనాలపై ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలు సరైనవి కాదన్నారు. 33శాతం నష్టపోయిన పొలాలను మాత్రమే అంచనా వేయాలన్న అధికారుల తీరు లోపభూయిష్టంగా ఉందన్నారు. 20 శాతం, 30 శాతం నష్టపోయిన రైతుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఈ అంచనాలతో రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏపీ రైతు సంఘం ప్రతినిధి బృందాలు ఇప్పటికే డివిజన్ లోని 10 మండలాల్లో పర్యటించి, రైతులు నష్టపోయిన విధానం, పెట్టుబడులు తదితర విషయాలను రైతుల ద్వారానే తెలుసుకున్నారన్నారు. వారి ఆవేదన వర్ణనాతీతంగా ఉందన్నారు. అధికారులు ప్రతి గింజను ప్రభుత్వమే

2 లో

ఆశాజనకంగా మిర్చి ధరలు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నాయి. 341 రకం కనిష్ఠం రూ.20 వేలు, గరిష్ఠం రూ.24 వేలు, కొత్తవి బంగారం రూ.18వేలు-23 వేలు, 273 రకం రూ.19 వేలు-23500, సువర్ణ బివైడి రకం రూ.21 వేలు-26 వేలు, నెంబరు 5రకం రూ.22 వేలు-27,500 ధరలు పలికాయి. బుధవారం రాయలసీమ నుంచి వచ్చిన మిర్చి నాణ్యత బాగుందని అందువల్ల ధరలు కూడా బాగా వచ్చాయని వ్యాపారులు తెలిపారు. ఇదిలా ఉండగా ఉమ్మడి గుంటూరు, ఉమ్మడి ప్రకాశం, ఎన్‌టిఆర్ జిల్లాల నుంచి వారం పది రోజుల్లో సరుకువస్తుందని అధికారులు భావిస్తున్నారు. తొలి విడత కోసి కల్లాల్లో ఆరబోసిన మిర్చి ప్రస్తుతం రైతులు ఆరబెట్టి ఉంచారని జనవరి మొదటి వారంలో గుంటూరు మిర్చి యార్డుకు వస్తుందన్నారు. ఇటీవల వచ్చిన మాండూస్ తుపాను తాకిడికి కొన్ని ప్రాంతాల్లో మిర్చి పంటకు నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో నాణ్యత దెబ్బతింటుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షలకు వయోపరిమితి పెంచాలి

(మొదటి పేజీ తరువాయి)

వయోపరిమితి ప్రస్తావన లేకుండా అభ్యర్థులను మోసం చేశారన్నారు. ఒక ప్రక్క యంగ్‌స్టార్స్‌ను మా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని చెబుతూ మరో ప్రక్క 60 నుండి 62 సంవత్సరాలుకు రిటైర్‌మెంట్ ప్రకటించారు తప్ప యువకులుగా వున్న వారికి మాత్రం వయోపరిమితి పెంచమంటే అరెస్టులు, నిర్భంధాలు విధించడం సరికాదన్నారు. దీనితో పాటు పరీక్షా కాల వ్యవధి కేవలం 52 రోజుల వున్నదని, ఇప్పుడు వున్న సిలబస్ రివిజన్ చేసుకోవడానికూడా సరిపోదని కావున 90 రోజుల కాల వ్యవధి పెంచాలని కోరారు. ఎ.ఐ.వై.ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.కె.వలి మాట్లాడుతూ వయోపరిమితి పెంచమని కోరుతూ అభ్యర్థులు అనేక రూపాలలో ఇప్పటికీ ఆందోళన చేసిన, ఎమ్.ఎల్.ఎలకు, మంత్రులకు వినతిపత్రాలు ఇచ్చినా కూడా ప్రభుత్వం స్పదించకపోవడం దారుణమన్నారు. ప్రక్క రాష్ట్రాలు అయిన తెలంగాణ, తమిళనాడులో 3సంవత్సరాల సడలింపు ఇచ్చిందన్నారు. జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి సంవత్సరం పోస్టులు విడుదల చేసి వుంటే ఇప్పుడు వయోపరిమితి అడిగేవారు కాదని, అభ్యర్థుల జీవితాలతో ఆడుకోవడం సరికాదన్నారు. ఇప్పటికే అనేక వ్యయప్రయాసాల కూర్చి చదువుకుంటున్న అభ్యర్థులను ఆదుకోవాలన్నారు. కనీసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా అయినా తీసుకబురు అందుతుందని ఎదురుచూస్తున్నారని, ఇప్పటికూడా స్పందించకపోతే అన్ని యువజన, విద్యార్థి సంఘాలతో కలుపుకుని ఆందోళనను ఉదతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డి.వై.ఎఫ్.ఐ జిల్లా కన్వీనర్ వై.కృష్ణకాంత్, ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ఎమ్. కిరణ్, ఎ.ఐ.వై.ఎఫ్ జిల్లా అధ్యక్షులు జె.చైతన్య, ఎ.ఐ.ఎస్.ఎఫ్ నగర కార్యదర్శి యశ్వంత్, ఎస్.ఎఫ్.ఐ నాయకులు కె.సాయికుమార్, నగర కార్యదర్శి సుధీర్ పాల్గొన్నారు. **నరసరావుపేట:** రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పోలీస్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే నిరుద్యోగులకు దరఖాస్తుకు వయోపరిమితి వయస్సు తమిళనాడు, తెలంగాణ తరహా మరో 5 ఏళ్ళు పెంచి రాష్ట్ర నిరుద్యోగులకు న్యాయం చేయాలని ఏ.ఐ.వై.ఎఫ్ ఏరియా కార్యదర్శి గుండాల హర్ష అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పోలీస్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.వై.ఎఫ్ నాయకులు గాలి నాగరాజు కాసా సురేష్ గుండాల హర్ష రాము పాల్గొన్నారు.

పిటిషనర్‌కు భద్రత కల్పించండి

నర్సారావు పేట మసీదు నిర్వహణ కేసులో హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి- అమరావతి: కోర్టులో పిటిషన్ వేసిన ఇద్దరిలో ఒకరు హత్యగావింపబడటంతో రెండో వ్యక్తికి రక్షణ కల్పించాలని పల్నాడు జిల్లా ఎస్పీకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. రెండో పిటిషనర్ షేక్ ఫరీద్ (70)కు తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు భద్రత కల్పించాలని జస్టిస్ బి.దేవానంద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పల్నాడు జిల్లా, నర్సరావుపేట, శ్రీరాంపురంలోని జామా మసీదు నిర్వహణను మైనారిటీ శాఖ స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు అడ్డుకోవాలంటూ నర్సరావుపేటకు చెందిన షేక్ ఇబ్రహీం, షేక్ ఫరీద్ సంయుక్తంగా హైకోర్టులో రిట్ దాఖలు చేశారు. వాళ్ల లాయర్ టి.అనూప్ కుమార్ వాదిస్తూ పిటిషనర్ షేక్ ఇబ్రహీం మంగళవారం హత్యకు గురయ్యారని చెప్పారు. పిటిషన్‌ను విత్‌డ్రా చేసుకోకపోతే హత్య చేస్తామని రెండో పిటిషనర్‌కు బెదిరింపులు వస్తున్నాయని తెలిపారు. విచారణను ఈ నెల 28కి వాయిదా వేసింది.

ముగ్గురు అధికారులకు షోకాజ్ నోటీసులు

ఇద్దరు వాలంటరీల తొలగింపునకు ఆదేశాలు

రైతు భరోసా నిధుల దుర్వినియోగంపై చర్యలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామంలో కౌలు రైతు కార్డుల మంజూరులో జరిగిన అవకతవకల నేపధ్యంలో ముగ్గురు అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేసి మరో ఇద్దరు వాలంటీర్లను తొలగించాలని జిల్లా కలెక్టరు బుధవారం శివ శంకర్ లో తేటి ఆదేశాలు జారీ చేశారు. గ్రామానికి చెందిన కాకర్ల సాంబయ్య తో పాటు మరో 41 మంది కౌలు రైతుల పేరుతో పంట సాగు వివరాలు నమోదు పత్రాలను రైతులకు తెలియకుండా వీఆర్వో నమోదు చేశారని ఫిర్యాదులు వచ్చాయి. రైతు భరోసాకి సంబంధించిన సొమ్ము రైతుల ఖాతాల్లో జమ చేసి ఆ నగదును రైతుల ఖాతాల ద్వారా విత్‌డ్రా చేయించి అక్రమాలకు పాల్పడినట్టు విచారణలో తేలింది. వీఆర్వో బి. రామారావు, ఇద్దరు వాలంటర్ల ద్వారా అక్రమాలకు పాల్పడ్డారు. గ్రామ వ్యవసాయ సహాయకులు కే. వెంకట శ్రీనివాసరావు, మండల వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులకు తెలియకుండా రైతు భరోసా నిధులు ఖాతాల్లో జమ కావడంతో బాధిత రైతులు ఇటీవల జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఐ. మురళి, పులివెందుల ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్‌ను విచారణ చేశారు. ఈమేరకు జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పించారు. నివేదిక సమర్పించిన ఆధారంగా కారంపూడి ఎవో, గ్రామ వ్యవసాయ శాఖ అధికారి, వీఆర్‌వోలకు నోటీసులు జారీ చేశారు. ఇద్దరు వాలంటరీలను విధుల నుండి తొలగించాలని జిల్లా పరిషత్ సీఈవోను కలెక్టర్ ఆదేశించారు. అవకతలపై లోతుగా దర్యాప్తు చేసి నివేదిక ఆధారంగా నిబంధన ప్రకారం వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెల్లడించారు.

యడవల్లి భూముల్లో ఎర్రజెండాలు

(మొదటి పేజీ తరువాయి)

నాటారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు నాగలి పట్టి పొలం దున్నారు. జొన్న విత్తనాలు నాటి సాగు ప్రారంభించారు. అనంతం దళిత రైతులు తాళ్లూరి వెం కట్రావు వేల్పుల రమేష్ తదితరుల భూములను దున్ని సాగు చేశారు. ఈ సందర్భంగా దడాల సుబ్బారావు మాట్లాడుతు జగన్మోహన్ రెడ్డికి, మంత్రి విడుదల రజనీకి రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఎన్నికలు సంవత్సర కాలంలో రాబోతున్నాయని ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. గత సంవత్సర కాలంగా ఈ యడవల్లి దళిత రైతులకు న్యాయం చేయమని అనేక సార్లు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోనందున భూ పోరాటం చేపట్టామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయమైన దళిత రైతుల డిమాం డ్లను వెంటనే తీర్చాలన్నారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై రాధాకష్ణ మాట్లాడుతూ దళిత రైతులకు న్యాయం జరిగే వరకూ ఈ పోరాటం ఆగదన్నారు. నిరుపేద దళిత రైతులకు రావలసిన ప్రతిఫలం రాలేదని ఆ ప్రతిఫలాన్ని కాజేసిన వ్యక్తులపై పెట్టిన కేసులు ఇప్పటికి పట్టించుకోవడం లేదని వాటిపై విచారణ జరిపి వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్రా మాల్యాద్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి యడవల్లి దళిత రైతులకు పూర్తి స్థాయిలో అన్యాయం చేశారని దుయ్యబట్టారు. వెంటనే దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ఈ భూములను ప్రభుత్వం కాజేయ్యాలని చూసిందని అ ప్పుడు ఇదే దళితులకు మద్దతుగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నేడు ఆ భూములను లాక్కోవడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా వారికి భూములు ఇవ్వాలని లేనిచో తగినరీతిలో నష్ట పరిహారం ఇవ్వాలని, అదే స్థానంలో దళితులు వ్యవసాయం చేసుకునేందుకు మరో చోట



మాట్లాడుతున్న గుంటూరు విజయకుమార్



మాట్లాడుతున్న జి రవిబాబు

ఆయన భూమినివ్వాలని డిమాండ్ చేశారు. వారికి న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆగదు అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఎం రాధాకష్ణ, జనక్రాంతి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ గౌస్, వ్యకాస పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ లక్ష్మేశ్వరరెడ్డి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి గంజిమాల రవిబాబు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు తది తరులు ప్రసంగించారు. కార్యక్రమంలో సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కె. హనుమంత రెడ్డి, ఎస్.ఆంజనేయ నాయక్, వ్యకాస జిల్లా అధ్యక్షులు కె రోశయ్య, జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షులు కామినేని రామారావు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ సిలారు, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి పెద్దిరాజు, నాయకులు గుంటుపల్లి బాలకష్ణ, ఎం విల్సన్, పేరుబోయిన వెంకటేశ్వర్లు, సాతులూరు లూథర్, మ హేష్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న మేకల సాంబశివరావు

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి- తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని చిర్రావూరు గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ కార్యక్రమం బుధవారం గ్రామ సచివాలయ కార్యాలయంలో జరిగింది. గ్రామానికి చెందిన వీరిశెట్టి లక్ష్మికి రూ.1 లక్ష సీఎం సహాయ నిధి చెక్కును రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా వైసిపి గ్రామ నాయకులు మేకల సాంబశివరావు, కాసినేడి బాజీ గంగాధర్ రావులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ కార్యదర్శి ఏ గోపాల రెడ్డి, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్స్, అంగన్వాడీ టీచర్లు, డ్వాక్రా యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కృష్ణమూర్తి తదితరులు

వైసిపి గ్రామ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

సిఎం జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఎంటిఎంసి పరిధిలోనీ కుంచనపల్లి గ్రామంలో వైసిపి గ్రామ కార్యాలయాన్ని వైసిపి మండల కన్వీనర్ పాటిబండ్ల కృష్ణమూర్తి, పట్టణ వైసిపి కన్వీనర్ బి. వేణుగోపాలస్వామి రెడ్డి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో గామ అధ్యక్షులు మిర్యాల రాంబాబు, గ్రామ మాజీ సర్పంచ్ అమరా నాగయ్య, ఇప్పటం సొసైటీ అధ్యక్షులు కె.శివ నాగేశ్వరరావు, మండల యువజన విభాగం అధ్యక్షులు ఎం. వివేకానంద రెడ్డి, మండల నాయకులు కె.రాఘవరావు, జి.తాతారావు, వెంకటరెడ్డి, కె.సాంబిరెడ్డి,డేవిడ్‌లు పాల్గొన్నారు.

రోగికి ప్రయాణ ఖర్చులు అందచేత

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



నగదును అందజేస్తున్న వైద్యులు

రోడ్డు ప్రమాదంలో గాయపడి తన వాళ్ళు అందు బాటంలో లేకపోయినా ఒంటరి వాడైనా రోగికి వైద్యం అందించి స్వగ్రామానికి పంపించి మానవత్వాన్ని చాటుకున్నారు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు. వివరాల్లోకి వెళ్తే మహారాష్ట్ర నాగపూర్‌కు చెందిన సూరజ్ గులాబ్ సింగ్ ఈ నెల 12వ తేదీన రైల్వే స్టేషన్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ప్రమాదంలో గాయపడిన అతడిని స్థానికులు 108 సహాయంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకుని వచ్చారు. అత్యవసర విభాగంలో వైద్య పరీక్షలు చేసి రోగిని ఎముకలు కీళ్ల విభాగనికి పంపించారు. ఎముకలు కీళ్ళ విభాగం రెండో యూనిట్ ప్రొఫెసర్ డాక్టర్ దాసరి వెంకటేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ బి సింధూర, డాక్టర్ రవి, డాక్టర్ సుస్మితలు రోగికి శస్త్ర చికిత్స చేసి విరిగిన ఎముకను సాధారణ స్థాయికి తీసుకుని వచ్చారు. అతని స్వగ్రామానికి వెళ్లేందుకు డబ్బులు లేకపోవడంతో సూపరింటెండెంట్ ప్రభావతి ఆధ్వర్యంలో డాక్టర్లు వారికి ఆర్థిక సాయం చేశారు.

పంట నష్టం పై కాకి లెక్కలు వద్దు

(మొదటి పేజీ తరువాయి)

కొనుగోలు చేస్తుందని ప్రకటించినప్పటికీ, కనీసం 10శాతం పంటను కూడా కొనుగోలు చేసిన దాఖలాలు లేవని విమర్శించారు. ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 1545, సాధారణ రకానికి రూ. 1535 ప్రకటించినప్పటికీ సకాలంలో కొనుగోలు చేయ కపోవడంతో, దళారుల బారిన పడి బస్తాకు దాదాపు రూ. 340 వరకు రైతులు నష్టపోతున్నారన్నారు. అధిక వర్షాల ప్రభావంతో దాదాపు ఎకరానికి పది బస్తాల పంట దిగుబడి తగ్గుతుందని అన్నారు. కౌలు రైతుల విషయానికి వస్తే ఎకరానికి రూ.20 వేల నుంచి రూ.24వేల వరకూ ముందస్తు కౌలు చెల్లించి తీవ్రమైన నష్టాల్లో ఉన్నారన్నారు. అలాగే వర్షాలకు ముందు మొక్కజొన్న విత్తనాలు చల్లిన రైతులు ఎకరాకు దాదాపు రూ.8వేలు పెట్టుబడి పెట్టారని, అది కూడా రైతులకు నష్టమే అన్నారు. ఈ నేపథ్యంలో రైతులను ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆదుకోవాలని, రెండో పంటకు విత్తనాలను ఉచితంగా అందించాలని ,రైతు భరోసా కేంద్రాల ద్వారానే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సంక్షేమం కోసం స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను కచ్చితంగా అమలు చేయాలని కోరారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబి రెడ్డి మాట్లాడుతూ పంట నష్టం అంచనాలకు పూర్తిస్థాయిలో సిబ్బందిని కేటాయించి, త్వరితన లెక్కలు తేల్చాలన్నారు. పూర్తి పారదర్శకంగా అంచనాలు వేయాలన్నారు. రైతులను పూర్తిస్థాయిలో ఆదుకోవాలన్నారు. సమావేశంలో నాయకులు షేక్ హుస్సేన్ వలి, పి జోనేష్ తదితరులు పాల్గొన్నారు.

స్టాఫ్‌వేర్ గందరగోళం

(మొదటి పేజీ తరువాయి)

వివరాలు, బదిలీలు, పదోన్నతులు పొందిన వివరాలు ఈ సైట్‌లో ఒక విధంగా, ఉద్యోగి సర్వీసు రిజిస్ట్రరులో మరో విధంగా ఉన్నాయని చెబుతున్నారు. మరో వైపు జిల్లాలో ఇటీవల చేపట్టిన సంస్కరణల వల్ల పాఠశాలల్లో సర్దుబాటు తరువాత నిబంధనల ప్రకారం 3 వేల మందికి పైగా బదిలీకి అవకాశం ఉంది. నూతన విద్యా విధానం అమలులో భాగంగా మూడు, నాలుగు, ఐదు తరగతులను సమీప హైస్కూల్సులో విలీనం చేయడం వల్ల జిల్లాలో ఇప్పటికే 1400 మంది ఉపాధ్యాయులను సర్దుబాటు చేశారు. మరో 1600 మందికి బదిలీకి అవకాశం ఉంటుందని తెలిసింది. అయినా ఇప్పటికీ చాలా పాఠశాలల్లో టీచరు, విద్యార్థుల నిష్పత్తిలో ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల విద్యార్థులు ఇప్పటికీ ఇబ్బంది పడుతున్నారు. దరఖాస్తుల పరిశీలన 26 వరకు జరుగుతుంది. 27వతేదీ నుంచి ఖాళీగా ఉన్న స్థానాలను కోరుకునే అవకాశం కల్పిస్తారని తెలిసింది.

సత్తెనపల్లిలో గంజాయి సాగు

- ఇరువురి నిందితుల అరెస్టు
- వివరాలు వెల్లడించిన సిఐ శ్రీధర్ బాబు

ప్రజాశక్తి -సత్తెనపల్లి రూరల్

గంజాయి సాగు చేస్తున్న ఇరువురు నిందితులను స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అరెస్టు చేశారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణ పరిధిలోని అచ్చంపేట రైల్వే గేటు సమీపంలో పత్తి పంట మద్యలో గంజాయి మొక్కలు సాగుచేస్తున్నారన్న సమాచారం మేరకు సిఐ శ్రీధర్ బాబు సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. 7 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకుని సాగుచేసిన దూడల వెంకటేశ్వరరావును, గంజాయిని కొనుగోలు చేస్తున్న ఆకుల విశ్వేశ్వరరావులను సెబ్ అధికారులు బుధవారం అరెస్టు చేశారు. సిఐ శ్రీధర్ బాబు తెలిపిన వివరాల ప్రకారం సత్తెనపల్లి పట్టణం 31 వార్డుకు చెందిన టి వెంకట మోహన్ రావుకు చెందిన సర్వే నెంబర్ 681సి1లో వున్న సుమారు మూడు ఎకరాల పొలాన్ని అచ్చంపేట రోడ్డులోని వావిలాల నగర్‌కు చెందిన దూడల వెంకటేశ్వరరావు కౌలుకు తీసుకుని పత్తి పంటను సాగు చేశాడు. అతని సమీప బంధువు ఆకుల విశ్వేశ్వరరావు ప్రోత్సాహంతో పంట మద్యలో గంజాయి మొక్కలు సాగుచేస్తున్నాడు. ఇలా పండించిన గంజాయిని ఆకుల విశ్వేశ్వరరావు కు విక్రయిస్తున్నాడు. విశ్వేశ్వరరావు చిన్న చిన్న పొట్లాలుగా చేసి సాధువులకు విక్రయిస్తున్నాడు. లాభసాటిగా ఉండటంతో వెంకటేశ్వరరావు పత్తి పంట మద్యలో అక్కడక్కడ ఏడు గంజాయి మొక్కలు సాగు చేసాడు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులకు వచ్చిన సమాచారం మేరకు మంగళవారం రాత్రి సమయంలో పత్తి పొలంలో తనిఖీలు నిర్వహించారు. గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. సుమారు 4 కేజీల వరకు వుంటుందని సిఐ శ్రీధర్ బాబు తెలిపారు. గంజాయి సాగుచేసిన దూడల వెంకటేశ్వరరావును సాగుచేసిన గంజాయిని విక్రయిస్తున్న ఆకుల విశ్వేశ్వరరావును అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు సిఐ శ్రీధర్ బాబు వెల్లడించారు. గంజాయి సాగు చేసినా, విక్రయించినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎస్ఐ టి.తులసి సిబ్బంది, డి శాంసన్ ఐ.రాజశేఖర్ బాబు, వై.తిరుపతమ్మ, శ్రీనివాసులు పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న గంజాయి మొక్కలు చూపుతున్న అధికారులు

తప్పించుకుని తిరుగుతున్న ముద్దాయిలు అరెస్టు

ప్రజాశక్తి -మంగళగిరి

గంజాయి కేసులో తప్పించుకుని తిరుగుతున్న ముగ్గురు ముద్దాయిలను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు.వీరికి మంగళగిరి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2009వ సంవత్సరంలో 76 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్న కేసులో ఆనాడు జిల్లా కోర్టు ముగ్గురికి పది ఏళ్లు జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.1లక్ష చొప్పున జరిమానా విధిస్తూ తిర్పునిచ్చింది. అయితే జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పుపై హైకోర్టుకు వెళ్లి ముగ్గురు ముద్దాలైన ఈనూక నాయుడు, డి లోవరాజు, ఎం అర్జున బెయిల్ తీసుకొని బయటకు వచ్చారు. ముగ్గురు వాయిదాలకు హాజరు కాకుండా తప్పించుకుని 12 ఏళ్ల నుండి తిరుగుతున్నారు. దీంతో మరల హైకోర్టు ముద్దాయిల తీరుపై ఆగ్రహాన్ని వ్యక్తం చేసి, నాన్ బెయిల్ బుల్ వారెంట్ జారీ చేసింది. గుంటూరు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ ఆదేశాల మేరకు ఎస్ఈబి అడిషనల్ ఎస్పీ డి మహేష్ ప్రత్యేక టీం ఏర్పాటు చేసింది. ఈ టీం సభ్యులు విశాఖపట్నం జిల్లా నర్సి పట్నం వద్ద ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లుగా మంగళగిరి ఎస్ఇబి సీఐ మారయ్యాబాబు బుధవారం తెలిపారు. అరెస్ట్ చేసిన ముగ్గురు ముద్దాయిలను గుంటూరు ఒకటో ఏడిజె కోర్టులో హాజరు పరచగా గతంలో ఇచ్చిన తీర్పును అమలు చేసింది. టీం సభ్యులను జిల్లా ఎస్పీ అభినందించారు.

రోడ్డు ప్రమాదాల్లో ...

ఏడుగురికి గాయాలు

ప్రజాశక్తి -నాదెండ్ల

రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలైన సంఘటన గణపవరం జాతీయ రహదారి సమీపంలోని ఎంఎల్ కంపెనీ వద్ద బుధవారం చోటు చేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం గుంటూరు నుంచి నాదెండ్ల మండలంలోని అమీన్ సాహెబ్ పాలెం వెళ్తున్న కారును ఎంఎల్ టుబాకో కంపెనీ వద్ద లారీ ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ప్రత్తిపాటి దివ్య, ప్రత్తిపాటి శేఖర్, ప్రత్తిపాటి జ్యోతి, నాగరాజు, రాజులకు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న నాదెండ్ల మండల 108 సిబ్బంది వారిని అంబులెన్స్‌లో చిలకలూరిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

పొగ మంచులో 9 వాహనాలు ఢీ

ఇరువురికి గాయాలు

దట్టమైన పొగ మంచు కారణంగా జాతీయ రహదారిపై 9 వాహనాలు ఒకదాన్ని ఒకటి ఢీకొన్న సంఘటన మండలంలోని గణపవరం వద్ద కలకత్తా చెన్నై రహదారిలో బుధవారం చోటు చేసుకుంది నాదెండ్ల పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం దట్టమైన పొగ మంచు కారణంతో ముందు వెళ్తున్న ఆర్టీసీ బస్సును వెనక నుండి లారీ ఢీకొనడంతో ఒకదాన్ని వెంట ఒకటి 9 వాహనాలు ఢీ కొన్నాయి ఎటువంటి ప్రాణహాని జరగలేదు. బస్సులో ఉన్న ఇద్దరికీ గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న వెంటనే 108లో చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ సంఘటన జరిగిన తర్వాత సుమారు మూడు కిలోమీటర్ల వాహనాలు ఇరువైపులా నిలిచిపోయాయి. నాదెండ్ల పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని వాహనాల రకాలపోకలను క్రమబద్ధీకరించారు.

వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి- పొన్నూరు రూరల్

కుటుంబ కలహాల కారణంగా వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన పొన్నూరులో బుధవారం చోటు చేసుకుంది. పొన్నూరు మండలం చింతలపూడి చెందిన భాగ్యరేఖ(32) మహిళా వాలంటీర్‌గా పని చేస్తుంది. బుధవారం ఆమె నివసిస్తున్న అపార్ట్మెంట్ పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. కుమార్తె మృతిపై తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పొన్నూరు రూరల్ ఎస్సై భార్గవ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. భాగ్యరేఖ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిడుబ్రోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పట్టుబడ్డ మద్యం సీసాలు ధ్వంసం

ప్రజాశక్తి- మేడికొండూరు.

మేడికొండూరు, ఫిరంగిపురం మండలాలలో వివిధ కేసుల్లో పట్టుబడిన అక్రమ మద్యం బాటిల్లను మేడికొండూరు సిఐ ఎండిఏ అల్తాఫ్ హుస్సేన్ ,ఫిరంగిపురం ఎస్ఐ ఎం లక్ష్మీనారాయణ రెడ్డి, రెవిన్యూ సిబ్బంది సమక్షంలో బుధవారం ధ్వంసం చేశారు. మండలాల్లో చెందిన 84 మద్యం బాటిల్ లను పేరేచర్ల సమీపంలోని నాగార్జున బ్రాంచ్ కెనాల్ వద్ద వంశం చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ వెంకట్రావు, కానిస్టేబుల్ జానీ, పీసీలు నజీరు, సిద్దు, హెూంగార్డు జానీ తదితరులు పాల్గొన్నారు.

గడువు ముగిసిన బీరు సీసాలు తొలగింపు

ప్రజాశక్తి- మేడికొండూరు.

మండల కేంద్రంలోని ప్రభుత్వ మద్యం షాపుని బుధవారం ఐఎంఎల్ డిపో సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు తనిఖీ చేశారు. ప్రధానంగా షాపులో కాలం చెల్లిన బీరుబాటిలను గుర్తించి వాటిని తొలగించారు. ఐఎమ్ఎల్ డిపో మేనేజర్ సుధాకర్ రెడ్డి ఆదేశాల మేరకు గడువు ముగిసిన 179 బీరుబాటిలను తొలగించినట్లు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో సిబ్బంది పీ శ్రీనివాసరావు, డి. ఆశీర్వాదం, మద్యం షాపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోవద్దు

జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్

ప్రజాశక్తి-రెంటచింతల

అన్నదాతలు రేయనక పగలనకా కష్టించి పండించిన ధాన్యం పంటను దళారులకు అమ్మి నష్టపోవద్దని జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ రైతులను కోరారు. బుధవారం మండల కేంద్రమైన రెంటచింతలలోనే తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారానే రైతులకు గిట్టుబాటు ధర అందుతుందని పండించిన పంటను ప్రభుత్వానికి అమ్మి గిట్టుబాటు ధరను పొందాలన్నారు ధాన్యం అమ్మదలుచుకున్న రైతులు ఆ గ్రామ వీఆర్వో ను సంప్రదించి రైతు భరోసా కేంద్రాల ద్వారా వారి అమ్మకాలను జరపాలన్నారు పూర్తి వివరాల కోసం 8897798430 నంబరులో సంప్రదించాలన్నారు దాచేపల్లి నుండి మాచర్ల వరకు జాతీయ రహదారి నిర్మించే నిమిత్తం 167 ఏడి నెంబర్ ను కేటాయించమన్నారు. దాచేపల్లి నుండి మాచర్ల వరకు 43.65 కిలోమీటర్ల పొడవు ఉందని రెంటచింతలలో 6.71 హెక్టార్లు ప్రైవేటు భూమిని సేకరించినట్లు చెప్పారు. ఈ భూమికి ఎకరాకు 11.64 లక్షల రూపాయలు ప్రభుత్వం అందిస్తుందని జాతీయ రహదారిని ఆనుకొని ఉంటే 18.90 లక్షల దాకా ప్రభుత్వం చెల్లిస్తుంది అన్నారు ప్రస్తుతానికి 30 మీటర్ల పొడవు స్థలాన్ని సేకరిస్తామని పది మీటర్ల వెడల్పు రోడ్డు వేస్తామని తెలిపారు కార్యక్రమంలో గురజాల ఆర్డీవో అద్దయ్య, తహశీల్దార్ కె. పుల్లారావు, ఆర్ఐ కాంతారావు వీఆర్వో రామకృష్ణ పాల్గొన్నారు.

నిరుద్యోగికి కారు మంజూరు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గత నెల నవంబర్14న నిర్వహించిన నవోదయం కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న నరసరావుపేటకు చెందిన డి. బుచ్చయ్యకు బ్యాంకు రుణం ద్వారా 27 లక్షల 30 వేల విలువైన ఇన్నోవా కారును అందజేశారు. బుధవారం స్థానిక భువనచంద్ర టౌన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివ శంకర్, ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. అదేవిధంగా నరసరావుపేటకు చెందిన రాజేష్ ఖన్నాకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రుణం ద్వారా బొలెరో లియో, హోండా అమేజ్ కారుకు సంబంధించిన మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో నవోదయం కోఆర్డినేటర్ సంజీవరావు, జిల్లా పరిశ్రమల శాఖాధికారి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



యడ్లపాడులో సెమీక్రిస్మస్

ప్రజాశక్తి-యడ్లపాడు

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు వైద్య ఆరోగ్య సిబ్బంది ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టరు జి.శోభారాణి,ప్రత్యేక ఆహ్వానితులుగా నరసరావుపేట డిప్యూటి డిఎంహెచ్ఒ డాక్టరు టి.చంద్ర శేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ అందరూ మంచి మనసు కలిగి, సేవా దృక్పథం కలిగి అందరూ పని చేయాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఆర్. గోపినాయక్, , డాక్టర్ హెచ్ శ్యాంసన్, డాక్టర్ ప్రసాద్ నాయక్, వైద్యాధికారి ఎస్.పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

ట్యాబుల పంపిణీ విప్లవాత్మకమైన చర్య

- విద్యా వినియోగానికి మాత్రమే ట్యాబులు
- వాడకంలో అవకతవకలు జరిగితే సీజ్ చేస్తాం
- 980 స్కూలుకు నాడు నేడు-ద్వారా అభివృద్ధి
- జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి




ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎనిమిదవ తరగతి విద్యార్థులకు అన్ని పాఠ్యాంశాలతో కూడిన ట్యాబులను అందజేయడం విప్లవాత్మకమైన చర్య అని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్నారు. బుధవారం ఉదయం స్థానిక నరసరావుపేటలోని భువనచంద్ర టౌన్ హాలులో విద్యాశాఖ ఆధ్వర్యంలో 8వ తరగతి విద్యార్థినీవిద్యార్థులకు ట్యాబుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వినడం చూడడం ద్వారా పాఠ్యాంశాలపై పట్టు ఏర్పడుతుందన్న భావంతో రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిదో తరగతి పిల్లలకు ట్యాబులు అందజేయడం జరిగిందని చెప్పారు. తరగతిగదులలో పాఠ్యాంశాల బోధనను, ట్యాబులలోని పాఠ్యాంశాలను ఒకదానికొకటి కనెక్ట్ చేసు కుని చదువుకోవాలన్నారు. 8, 9 తరగ ్తులకు సంబంధించి మొత్తం పాఠ్యాం శాలను ఇందులో పొందుపరచడం జరిగిం దన్నారు. పిల్లలకు అర్థమయ్యేలా మంచి మంచి వీడియోలను అందుబాటు లోకి తెచ్చారన్నారు. ఈ ట్యాబులను కేవలం చదువుకు సంబంధించిన వినియోగానికి మాత్రమే ఉంచారని అన్నారు. వాడకంలో అవకతవకులు చేసి ఉపయోగించినట్ల యితే ఆ విషయాలు వెంటనే సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు చేర తాయని ఆయా పిల్లల ట్యాబులను సీజ్ చేసి వారి తల్లిదండ్రులకు వివరాలు అం దరి ముందు తెలియజేయడం జరుగు తుం దన్నారు. నాడు- నేడు కార్యక్రమం ద్వారా పల్నాడు జిల్లాలో రెండో విడతగా మరో 980 పాఠశాలలకు 36 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరుగుతుందని చెప్పారు. ఎమ్మెల్యే మాట్లా డుతూ విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం పెను మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. అందులో భాగంగా ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నేడు ట్యాబులు అందజే యడం జరిగిందన్నారు. ఐఐటి, మెడికల్ సీట్లు వాటిని సాధించాలంటే మంచి ఫౌండేషన్ ఉండాలని 8 వ తరగతి నుంచి ట్యాబులు అంద జేయడం జరిగిందన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటప్పయ్య మాట్లాడుతూ జిల్లాలో 20,690 మంది ఎనిమిదో తరగతి చదివి విద్యార్థులు ఉన్నారని, 1782 మంది టీచర్లు బోధిస్తున్నారని అన్నారు.. తొలి విడతగా జిల్లాకు 5,040 ట్యాబులు అందాయని వాటిని మండలానికి 180 చొప్పున అందజేస్తామన్నారు. అనంతరం జొన్నలగడ్డ, కాకాని తదితర ప్రాంతాల పాఠశాల విద్యార్థులకు ట్యాబులు అందజేశారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఓబుల నాయుడు, డిఆర్డిఏ పిడి బాలు నాయక్, చాంబర్ ఆఫ్ కామర్స్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆతుకూరి ఆంజనేయులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ అబ్దుల్ హనీఫ్, ఇవి స్వామి, స్వచ్ఛ ఆంధ్ర కమిషన్ డైరెక్టర్ సుజాత పాల్, ఎంపిపి శ్రీనివాస్, జడ్పిటిసి చిట్టిబాబు, బీసీ వెల్ఫేర్ కమిషన్ మెంబర్ శివ తదితరులు పాల్గొన్నారు.

సాగునీరు విడుదల చేయండి

- గొట్టుముక్కల మేజర్ అన్నదాతల విజ్ఞప్తి
- ఎండిపోతున్న పైర్లు
- మిర్చి, మొక్కజొన్న తది తర పంటలు సాగు
- దిగుబడులపై ప్రభావం పడుతుందంటున్న రైతులు



ప్రజాశక్తి- రెంటచింతల

రెంటచింతల-గురజాల ప్రధాన రహదారిపై ఉన్న గొట్టుముక్కల మేజర్ కు సాగునీటిని విడుదల చేయాలని ప లం వ ్ం అన్నదాతలు కోరుతున్నారు. గత వారం రోజులుగా నీటిని నిలిపి వేయడం వలన పైర్లు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంచి అదునులో ఉన్న పంటలకు సాగునీటి కొరత ఏర్పడితే ఆ ప్రభావం దిగు బడులపై ఉంటుందని అన్నారు. ఈ మేజర్ కింద ప్రస్తుతం మిర్చి, మొక్కజొన్న తది తర పంటలు సాగవుతున్నాయి.

సుమారు 120 క్యూసెక్కుల ప్రవాహంతో 15 వేల ఎకరాల దాకా వివిధ పంటలకు సాగునీటి సౌకర్యం అందుబాటులో ఉండేదని, మేజర్ కు నీటిని విడుదల ఆపడంతో పంటలు ఎండిపోయి తీవ్ర నష్టంలో కూరుకుపోతామన్నారు తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి సాగునీటిని విడుదల చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.



మాట్లాడుతున్న లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర్లు

రాయితీలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి- సత్తెనపల్లి రూరల్

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పరిశ్రమల శాఖ ఇస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు.సత్తెనపల్లి మండలం మండలం పరిషత్ కార్యాలయంలో ప్రధాన మంత్రి ఉపాధి కల్పనా పథకం పై ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఖాదీ పరిశ్రమల కమిషన్ ఆధ్వ ర్యంలో చిన్న పరిశ్రమలకు. పరిశ్రమల శాఖ ఇస్తున్న ప్రోత్సాహకాలు , మార్కె టింగ్ ఆన్లైన్ దరఖాస్తు విధానం పై అవగాహన కల్పించారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పరిశ్రమల ఇస్తున్న రాయితీలను ఉప యోగించుకుని పారిశ్రామిక వేత్త లుగా ఎదగాలని సూచించారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన నోడల్ అధికారి వి. కోటిరెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టు వ్యయంలో 35 శాతం ప్రభుత్వం రాయి తీ ఇస్తుందని వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఓ జీవి సత్యనారాయణ, యూనియన్ బ్యాంక్ మేనేజర్ జేజీ నాయక్ పరి శ్రమల శాఖ ఏడీ సాంబయ్య, వెలుగు పల్నాడు జిల్లా డిపిఎం హనుమానాయక్ ఏపిఎం కృపావాణి పాల్గొన్నారు

'జై భారత్'విద్యార్థికి వెండిపతకం



ప్రజాశక్తి - క్రోసూరు

మండల కేంద్రమైన క్రోసూరు జై భారత్ విద్యా సంస్థలకు చెందిన 8 వ తరగతి విద్యార్థి ఎస్ . జోసెఫ్ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ (కుస్తీ) పోటీలకు ఎంపికై వెండి వతకం సాధించినట్లు జై భారత్ విద్యా సంస్థల డైరెక్టర్ టి. జైనేంద్రా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ ఈ నెల 18,19,20 తేదీలలో తిరుపతి జిల్లా రేణిగుంటలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14 విభాగంలో 75 కే.జి కేటగిరి పోటీలలలో పాల్గొని, అద్భుతమైన ప్రతిభ చూపించి వెండి పతకం సాధించినట్లు తెలిపారు. జోసెఫ్ పతకం సాధించడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు.

అంతర్ విశ్వవిద్యాలయ పోటీలకు 'ధనలక్ష్మి' విద్యార్థులు



ప్రజాశక్తి-ఈపూరు

ఈ నెల19,20వ తేదీల్లో గుంటూరులోని ప్రభుత్వం మహిళ కళాశాల,ఏసి కళాశాలలో నిర్వహించిన అంతర్ కళాశాలల మహిళల, పురుషుల బాస్కెట్ బాల్ పోటీలలో ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాలకు చెందిన విద్యార్థిని షేక్ చాందిని,కె భాను ప్రకాష్ లు ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపల్ చుండు వెంకట్రావు తెలిపారు. ఈ నెల 27వ తేదీ నుండి 31వ తేదీ వరకు అహ్మద్ నగర్ లోని సావిత్రిబాయి పూలే విశ్వవిద్యాలయంలో అంతర విశ్వవిద్యాలయం పోటీలకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే, కె.భాను ప్రకాష్ ఈ నెల 27వ తేదీ నుండి 31వ తేదీ వరకు తమిళనాడు రాష్ట్రంలోని ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో జరిగే అంతర్ విశ్వవిద్యాలయ పోటీలకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారని తెలిపారు. విద్యార్థులను కళాశాలను సెక్రటరీ, కరస్పాండెంట్ మేదరమెట్ల రామ శేషగిరిరావు, అధ్యాపకులు వై.సురేష్, ఎం.సురేష్‌కుమార్, ఆర్.బలరాం నాయక్,ఎం. దాసు అభినందించారు.

పారిశుధ్య కార్మికులను కొనసాగించాలి

నేడు విజయవాడ సిఆర్‌డిఎ కార్యాలయం వద్ద నిరసన

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని గ్రామాల్లో పారిశుధ్య కార్మికులను కొనసాగించాలని సిఐటియు గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ ప్రభుత్వాన్ని కోరారు. రాజధాని గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణకు, కార్మికుల ఉపాధికి కొనసాగింపు అవసరమన్నారు. పని భద్రత కోసం కార్మికులు కుటుంబ సభ్యులతో గురువారం విజయవాడలో సిఆర్‌డిఎ కార్యాలయం వద్ద నిరసన తెలపనున్నారని చెప్పారు. సిఐటియు, పారిశుధ్య కార్మిక సంఘం నాయకులు రాజధాని గ్రామాల్లో బుధవారం పర్యటించి పెద్దల సహకారం కోరారు. ఎర్రబాలెంలో కార్మికులు ప్రదర్శన, తుళ్లూరులో ధర్నా నిర్వహించారు. ఈ సంధర్భంగా నేతాజీ మాట్లాడుతూ, రాజధాని 29 గ్రామాల్లోని పారిశుధ్య కార్మికులను జనవరి నుంచి పనిలేదు.. వేరే పనులు చూసుకోమని అధికారులు చెప్పడం సరైంది కాదన్నారు. 2017 నుంచి రాజధాని గ్రామాల్లో పారిశుధ్య పనులు నిర్వర్తిస్తున్న 400 మంది కార్మికులను కొనసాగించాలన్నారు. కార్మికులను తొలగిస్తే సిఐటియు అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని చెప్పారు. పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని, ప్రావిడెంట్ ఫండ్ సక్రమంగా జమ చెయ్యాలని అన్నారు. ఉద్యోగస్తుల పేరుతో కార్మికులకు నిలిపి వేసిన అమరావతి ఫించన్‌ను ఇవ్వాలని లేని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సిఐటియు గుంటూరు జిల్లా కార్యదర్శి బి లక్ష్మణరావు మాట్లాడుతూ, పారిశుధ్య కార్మికుల పట్ల ప్రభుత్వం, అధికారులు కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కార్మికులు చైతన్యంతో పోరాటం చేయాలన్నారు. కార్మికులకు సిఐటియు అండగా ఉంటుందని చెప్పారు. పోరాడకుండా ప్రభుత్వం, అధికారులు దిగిరారని అన్నారు. కార్యక్రమంలో రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం రవి, సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజు,నాయకులు వల్లభాపురం వెంకటేశ్వర రావు, చెరుకూరి సుశీల పాల్గొన్నారు.



తుళ్లూరులో కార్మికుల ప్రదర్శనలో పాల్గొన్న సి ఐ టి యు గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ తదితరులు

గృహ నిర్మాణాలను వేగిరపర్చండి : జెసి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఏటుకూరు జగనన్న కాలనీలను గౌరవ జాయింట్ కలెక్టర్ జి. రాజకుమారి ఆకస్మిక తనిఖీ జరిపి కాలనీ ప్రగతిని పర్యవేక్షించారు. కాలనీ నిర్మాణ పనులను ఏటుకూరు 1 నుండి 4 లేఔట్ లలోని కాంట్రాక్టర్లతో చర్చించారు. కాలనీలోని అంతర్గత రోడ్లు రిపైర్లు పనులు త్వరిత గతిన ప్రారంభించుటకు చర్యలు తీసుకోవాలని మునిసిపల్ ఇంజనీర్లను ఆదేశించారు. గహ నిర్మాణములకు అవసరమైన సిమెంట్, స్టీల్ లోడులను లే అవుట్ లో దిగుమతి చేయించవలసినదిగా హౌసింగ్ అధికారు లను ఆదేశించారు. బసేమెంట్ ఫిల్లింగ్ కు అవసరమైన గ్రావెల్ సరఫరా గురించి మునిసిపల్ యస్. ఇ.తో మాట్లాడారు. సి.సి. బ్లాక్స్ ప్లాంట్లు నిర్మాణము చేసే ప్రదేశములో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు త్వరితగతిన ఏర్పాటు చేయాలని కోరారు.



వీధిదీపాల స్థాయి పెంపునకు కృషి

కమిషనర్ చేకూరి కీర్తి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

నగరంలో ప్రధాన రహదారుల్లో మెరుగైన లైటింగ్ ఉండేలా వీధి దీపాలను ఏర్పాటు చేస్తున్నామని నగర కమిషనర్ చేకూరి కీర్తి తెలిపారు. బుధవారం కమిషనర్ ఆదేశాల మేరకు ఎన్.టి.ఆర్. సర్కిల్ నుండి మణిపురం వంతెన వరకు ఉన్న ప్రస్తుతం ఉన్న 135 వాట్స్ సెంట్రల్ మీడియన్స్ ఎల్.ఈ.డి. లూమినర్స్ స్థానంలో 180 వాట్స్ లూమినర్స్ ని ఏర్పాటు చేశారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్, జనాభా దష్ట్యా రాత్రి వేళల్లో కూడా ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించేందుకు వీధి దీపాల సామర్థ్యాన్ని పెంచి, మెరుగైన కాంతివంతమైన రహదారులను అందించుటకు జిఎంసి కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం మంచు కురవడం వలన వీధి దీపాల లైటింగ్ సరిపోక వాహనదార్లు ఇబ్బంది పడుతుండటం గమనించి, మెరుగైన లైటింగ్ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించామన్నారు. అందులో భాగంగా తొలివిడతగా ఎన్.టి.ఆర్. సర్కిల్ నుండి మణిపురం వంతెన వరకు 135 వాట్స్ తో ఉన్న 26 లూమినర్స్ స్థానంలో నూతనంగా 180 వాట్స్ కెపాసిటి లూమినర్స్ ని ఏర్పాటు చేశారన్నారు. దశల వారీగా నగరంలో ప్రధాన రహదారుల్లో కూడా వీధి దీపాల లూమినర్స్ కెపాసిటి పెంచడానికి చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

దళితుల శ్మశానవాటికలకు భూమి గుర్తించండి

సిఎం అదనపు కార్యదర్శి ముత్యాలరాజు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గ్రామాల్లో దళితులకు శ్మశాన వాటికల కోసం స్థలాలు గుర్తించాలని, వీటిని పంచాయతీల కార్యదర్శులకు అప్పగించి రెవెన్యూ రికార్డుల్లో అప్‌డేట్ చేసేలా అధికారులు ఆదేశాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి అదనపు సెక్రెటరీ ముత్యాల రాజు జిల్లా కలెక్టర్లకు సూచించారు. బుధవారం సాయంత్రం సచివాలయం నుండి ముఖ్యమంత్రి అదనపు సెక్రెటరీ ముత్యాల రాజు జిల్లా కలెక్టర్లతో అసైన్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ లాండ్, గ్రామాలలో ఎస్‌సిల శ్మశాన వాటికలకు స్థలాల సేకరణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. అగ్రికల్చర్ లాండ్ శ్మశాన వాటికల కోసం ప్రభుత్వ భూమిని గుర్తించాలని, తహాశీల్దార్లు ఇచ్చే రిపోర్ట్స్ కాకుండా జిల్లా కలెక్టర్లు స్వయంగా వెళ్ళి పరిశీలించాలన్నారు. ఆర్.ఓ.ఆర్ పట్టాలు ఇచ్చేటప్పుడు ప్రభుత్వ భూమిని సేకరించడం జరిగిందన్నారు. ఎస్‌సిల శ్మశాన వాటికలకు భూమి గ్రామాలకు సమీపంలోనే ఉండవలసిన అవసరం లేదని, కొద్ది దూరం అయినా స్థలం సేకరించాలన్నారు. ఏ గ్రామాల్లో అయితే శ్మశాన వాటికలకు స్థలం అవసరం అయి ఉన్నదో ఆ గ్రామాల్లో ఆర్ ఎస్ ఆర్ లు, ఆడంగల్ , విలేజ్ మ్యాప్ లను దగ్గర పెట్టుకుని పరిశీలిస్తే తప్పక ప్రభుత్వ భూమిని గుర్తించవచ్చన్నారు. గుర్తించిన భూమిని పంచాయితీ సెక్రెటరీలకు అప్పగించి రెవెన్యూ రికార్డులలో అప్ డేట్ చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా రెవెన్యూ అధికారి కే. చంద్రశేఖర రావు, రెవెన్యూ డివిజనల్ అధికారి ప్రభాకర రెడ్డి, కలక్టరేట్ పరిపాలనాధికారి పూర్ణ చంద్ర రావు పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జెసి

అంబటి రాజీనామా చేయాలి

టిడిపి నాయకులు తెనాలి, దేగల డిమాండ్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మంత్రి అంబటి రాంబాబుపై వచ్చిన అవినీతి ఆరోపణల నేపధ్యంలో ఆయన్ను తక్షణం పదవి నుంచి తొలగించాలని టిడిపి జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్, నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్ తెలిపారు. జిల్లా టిడిపి కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పేద ప్రజలకు వస్తున్న ప్రభుత్వ సొమ్ములో కూడా కమిషన్ అడగడం దారుణం అన్నారు. అంబటి రాంబాబు నీటిపారుదల శాఖ మంత్రి కాదు నోటిపారుదల మంత్రి అని జలగా లాగా పేదల సొమ్మును పీక్కు తింటున్నాడని ఆరోపించారు. సత్తెనపల్లిలో కన్న బిడ్డను కోల్పోయి అనాధాలుగాఉన్న తల్లిదండ్రులు లకు సీఎం రిలీఫ్ ఫండ్ డబ్బులు వస్తే దానిలో సగం ఇవ్వాలని కోరడం దారుణం అన్నారు. బాధితులు ప్రత్యక్షంగా మీడియా ముందుకి వచ్చి చెప్పిన తర్వాత కూడా అంబటి రాంబాబు మాత్రం పవన్ కళ్యాణ్ చంద్రబాబు కోసం మాట్లాడుతున్నాడని అనడం సిగ్గు చేటు అన్నారు. సొంత పార్టీ వారే అంబటి రాంబాబు పై అక్రమ మట్టి వ్యాపారం గురించి కోర్టులో పిటీషన్ వేసారని గుర్తు చేశారు. అంబటి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ పేరుతో బైజుస్ ఒప్పందం ద్వారా కొత్త దోపిడీకి రాష్ట్ర ప్రభుత్వం తెరలేపిందన్నారు.

చదువుకుంటేనే మంచి భవిష్యత్తు

విద్యార్థులకు ట్యాబుల పంపిణీలో ఎమ్మెల్యే మేకతోటి సుచరిత

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

విద్యార్థలకు చదువుకుంటేనే భవిష్యత్ ఉంటుందని రాష్ట్ర మాజి హోం మంత్రి ప్రత్తిపాడు శాసన సభ్యురాలు సూచరిత అన్నారు. బుధవరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థలకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్బంగ ఆమె మాట్లాడుతూ గతంలో తాను చదువుకునే రోజులలో కనీసం పాఠశాల భవనాలు కూడా లేవని, వర్షం పడితే పాఠశాలకు సెలవులు ఇచ్చేవారన్నారు. ఇప్పుడు ఆపరిస్థితి లేదన్నారు. నాడు నేడు క్రింద ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాఠశాలల రూపురేఖలు మార్చివేశారన్నారు. విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారం అందేలా మెనూలో మార్పులు చేశారన్నారు. ట్యాబ్‌లను ఉపయోగించుకుని విద్యార్థులు ఉన్నత స్థానంలోకి ఎదగాలన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి పి శైలజ, ఉప విద్యాశాఖాధికారి సుధాకర్‌రెడ్డి, ఎంఇఒ రమదేవి, ప్రధానోపాధ్యాయులు కూసుమ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





వృద్ధులకు రైల్వే రాయితి కొనసాగించాలి

ప్రజాశక్తి - గుంటూరు

అర్హులైన సీనియర్ సిటిజన్‌లకు రైల్వేస్‌లో రాయితీ గతంలో లాగా కొనసాగించాలని అవగాహన సీనియర్ సిటిజన్స్ కోఆర్డినేటర్ రావి వెంకటరత్నం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం అవగాహన సంస్థ కార్యాలయంలో సీనియర్ సిటిజన్స్ విస్తృత సమావేశం కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో వెంకటరత్నం మాట్లాడుతు రైల్వేలో వయోవృద్ధులకు రాయితీని కొనసాగించలేమని పార్లమెంట్ సాక్షిగా కేంద్రం ప్రకటించడం శోచనీయమన్నారు. సాధారణ ప్రజలకు రవాణా సాధనంగా ఉన్న రైల్వేలో సీనియర్ సిటిజన్‌లకు రాయితీని భారమవుతుందని తొలగించడం అన్యాయమన్నారు. కార్యదర్శి ఆర్ వి సింగయ్య మాట్లాడుతు గతంలో వారికి 50,40శాతం రాయితీ ఇచ్చేవారని కోవిడ్ సమయంలో వాటిని ఆపివేశారని, సాధారణ పరిస్థితులు ఏర్పడినా వాటిని పునరుద్ధరించలేదన్నారు. రాయితీలను పునరుద్ధరించాలని ఎంపిలకు వినతులు, రైల్వే మంత్రికి సంతకాలు సేకరించి ఇవ్వాలని సమావేశంలో తీర్మానించారు.

సెయింట్‌ఆన్స్ మహిళా కళాశాలలో క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక గోరంట్లలోని సెయింట్ ఆన్స మహిళా కళాశాలలో ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ రెవరెండ్ డాక్టర్. సిస్టర్ ఫాతిమారాణి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా రెవరెండ్ ఫాదర్ జ్యోతిరాజ్, రెవరెండ్ సిస్టర్ సౌజన్య విచ్చేశారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రసంగిస్తూ క్రిస్మస్ ప్రాముఖ్యతను తెలియజేశారు. ఆధ్యాత్మిక విలువలను పెంపొందించుకోవాలని, ప్రతి ఒక్కరూ ప్రేమ,దయ, శాంతి, సహనాన్ని, స్నేహం, సహాయగుణాలను కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. జ్యోతిరాజ్ క్రిస్మస్ సందేశమిస్తూ నైతిక విలువలను, తల్లిదండ్రుల విశిష్టతను గురించి తెలియజేశారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. సిస్టర్ సౌజన్య మాట్లాడుతూ క్రీస్తు జననం విశిష్టతను తెలియపరిచి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థినులు 'క్రీస్తుజననం' అనే నృత్యరూపకంను ప్రదర్శించారు.





రాష్ట్రం రూపురేఖలు మార్చిన ఘనత సీఎందే

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

ప్రజాశక్తి-అమరావతి

దశాబ్దాలుగా పాలకులు పట్టించుకోని సమస్యలను పట్టించుకుని, మూడేళ్లలో తీర్చి రాష్ట్రం రూపురేఖలు మార్చిన ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డి దే అని పెద కూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని అమరావతి శ్రీ రామకృష్ణ హిందూ హైస్కూల్ లో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు పైలా సోమినాయుడు పాల్గొన్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్

ప్రజాశక్తి-నరసరావుపేట

వైసిపి ఆధ్వర్యంలో నరస రావుపేట పట్టణంలోని భువన చంద్ర టౌన్ హాల్లో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల అనంతరం వివిధ డినామినేషన్లకు చెందిన పాస్టర్లకు బట్టలు పంపిణీ చేశారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. కేక్ కట్ చేసి కొవ్వొత్తులు వెలిగించారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని అన్నారు.

'పన్నులతో పట్టిపీడిస్తున్న ప్రభుత్వం'

ప్రజాశక్తి-నరసరావుపేట

అధిక పన్నులతో పేద ప్రజలను పట్టిపీడిస్తున్న వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని టిడిపి నియోజకవర్గ బాద్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు.నరసరావుపేట మండలం అల్లూరివారిపాలెం గ్రామంలో మంగళవారం "ఇదేం ఖర్మ రాష్ట్రానికి" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలకు వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. నిత్యావసర సరుకుల ధరలు నియంత్రించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా??చదలవాడ అరవింద బాబు అన్నారు. మండలంలోని అల్లూరివారిపాలెం లో బుధవారం "ఇదేం ఖర్మ రాష్ట్రానికి" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలకు వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ గ్రామాలలో గడిచిన మూడేళ్ళగా రహదారులు,తాగునీరు,వీధి దీపాలు వంటి మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు.

విచ్చలవిడిగా నిషేధిత పాలిథిన్ వినియోగం

- **అమరావతి మండలంలో పాలిథిన్ కవర్లపై నిషేధం పేరుకేనా?**
- **కనిపించని వస్త్ర, జ్యూట్ క్యారీ బ్యాగ్స్**

ప్రజాశక్తి-అమరావతి

మండలంలో నిషేధిత పాలిథిన్ కవర్ల విని యోగం యథేశ్చగా సాగుతోంది. మండలంలో సుమారు 66 వేలకు పైగా జనాభా నివసిస్తు న్నారు. ప్రతిరోజు చెత్త సేకరణలో సుమారు 40 శాతం ప్లాస్టిక్ వ్యర్థాలు ఉంటున్నాయని అధికారులు చెబు తున్నారు. ఇవి భూమిలో కలపడానికి వందేళ్లు పడుతుందని నిపుణులు చెబు తున్నారు. పాలిథిన్ ప్లాస్టిక్ విని యోగంపై నిషేధం ఉన్నప్పటికి హోల్ సేల్ వ్యాపారులు వాటిని బహిరంగనే విక్రయిస్తు న్నారు ఇప్పటికీ చిరు వ్యాపా రులు, వినియోగ దారులు వాడుతూనే ఉన్నారు. నిషేధం వంద శాతం అమలు చేస్తామని పాలకులు, అధి కారులు చేస్తున్న ప్రకటనలు ఆచరణకు నోచుకోవడం లేదు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయంగా వస్త్ర, జ్యూట్‌తో తయారు చేసిన సంచులు వాడాలని అధికారులు ప్రకటనలు చేసినప్పటికీ ఫలితం కనిపించడం లేదు. హోల్‌సేల్ వ్యాపారులకు, ప్రజలకు పట్టడం లేదు. తోపుడు బండ్లు, హోటళ్ల వాళ్లు, చిరు వ్యాపారులు నిషేధిత సంచులను విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. వినియోగించిన కవర్లను మురుగు కాలువల్లో పడేస్తుండ టంతో గ్రామాల్లో రోడ్లపై, డ్రైనేజ్





కాలవల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి మురుగుపారుదల నిలిచిపోతోంది. మండల పరిధి అధికారులు దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాల్సి ఉంది. నిషేధిత వస్తువులు పట్టుబడితే సదరు వ్యాపారులపై అక్కడి కక్కడే జరిమానా విధించి కఠిన చర్యలు తీసుకోవాలి. కానీ, మండల కేం ద్రంలో ఎక్కడా ఈవిధంగా అమలు జరుగుతున్న దాఖ లాలు కనబడటం లేదు. సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిషేధిత ప్లాస్టిక్ కవర్ల విక్రయాలు జరగకుండా చూడాల్సిన అవసరం ఉంది.

వృద్ధుడు ఇబ్రహీం హత్య కిరాతక చర్య

డాక్టర్ చదలవాడ ఆధ్వర్యంలో మైనారిటీ నాయకుల ఆందోళన

ప్రజాశక్తి-నరసరావుపేట

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో మంగళవారం కర్ణాటక బ్యాంక్ వద్ద హత్యకు గురైన మైనార్టీ నాయకుడు ఇబ్రహీంను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఇబ్రహీం కుటుంబానికి న్యాయం చేయా లని టిడిపి నియోజకవర్గ బాద్యులు డాక్టర్ చదల వాడ అరవిందబాబు ఆధ్వర్యంలో మైనారిటీ నాయకులు ఆందోళనకు దిగారు. మృతదేహంతో పల్నాడు రోడ్డులోని గడియార స్తంభం వద్ద రహదారిపై బైఠాయించి వైసిపి ప్రభుత్వానికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలను అంత మొందించేందుకే వైసిపి కంకణం కట్టుకుందని, పల్నాడులో శాంతిభద్రతల దుస్థితికి మొన్న మాచర్ల ఘటన, నిన్న జరిగిన ఇబ్రహీం హత్య నిదర్శనమన్నారు. ఇబ్రహీంను హత్య చేసిన నిందితులను అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఉసురు తీశారని, మైనారిటీల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ది కోసం వైసిపి పాకులాడుతుందని ఆరోపించారు.జిల్లా కలెక్టర్ వచ్చి ఇబ్రహీం కుటుంబ సభ్యులకు సమాదానం చెప్పా





లంటూ నినాదాలు చేశారు. టిడిపి శ్రేణులు నిరసన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండాపోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇబ్రహీం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. టిడిపి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రాము,గుంటూరు తూర్పు ఇన్-ఛార్జ్ నసిర్ అహ్మద్,మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-సత్తెనపల్లిటౌన్

ఏపి సీఎం వై.ఎస్.జగన్మోహనరెడ్డి 50 వ జన్మదిన వేడుకలు మంత్రి అంబటి రాంబాబు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా స్థానిక ఏరియా వైద్యశాలలోమెగా రక్తదాన శిబిరాన్ని ఆయన లాంఛనంగాప్రారంభించారు . రక్తదాన శిబిరానికి 702 మంది తమ రక్తాన్ని దానం చేయటం ఎంతో అభినందనీయమని మంత్రి అన్నారు. అనంతరం రక్త దాతలకు, నిర్వాహకులు , వాలెంటర్లకు ధవీకరణ పత్రా లను ఆయన అందించారు. నియోజకవర్గ పరిశీలకులు హనుమాన్ రెడ్డి , నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, డాక్టర్ గీతా హాసంతి , డాక్టర్ గజ్జల నాగభూషణ రెడ్డి , తాడిశెట్టి మురళి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



విద్యార్థులకు పరీక్ష ప్యాడులు పంపిణీ

ప్రజాశక్తి-నరసరావుపేట

రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ చింతా కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి ముఖ చిత్రాలతో తయారు చేసిన పరీక్ష ప్యాడ్ లను నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి అభ్యసిస్తున్న విద్యార్థులకు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ శివ శంకర్ లు పాల్గొని విద్యార్థులకు పంపిణీ చేశారు. నరసరావపేట నియోజకవర్గంలో వివిధ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే 6,000 మంది విద్యార్థులకు అందజేసినట్లు కిరణ్ కుమార్ తెలిపారు.

మెగా రక్తదాన శిబిరం



ప్రజాశక్తి- వినుకొండ

సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా స్థానిక వైసిపి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే బల్లా బ్రహ్మనాయుడు ప్రారంభించారు. యువకులు హాజరై రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ప్రజాప్రతినిధులు, వైద్యులు, సిబ్బంది, వైసిపి నాయకులు పాల్గొన్నారు. **అమరావతి:** మండల కేంద్రమైన అమరావతి గ్రామ సచివాలయ కార్యాలయంలో వైసిపి సీనియర్ నాయకులు, అమరావతి గ్రామ ఉప సర్పంచ్ నిమ్మ. విజయ సాగర్ బాబు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో జగన్ జన్మదిన కేకును విజయ సాగర్ బాబు కట్ చేశారు. **యడ్లపాడు :** మండలం లోని సొలసలోని సొసైటీ బిల్డింగ్



ప్రాంగణంలో ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. వైసిపి నాయకులు, మాజీ ఎంపీపీ మద్దూరి విజయబాల చంద్రారెడ్డి, పల్నాడు బ్లడ్‌బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరంలో 32 మంది నుంచి రక్తసేకరణ చేశారు. ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా చిలకలూరిపేట నియోజకవర్గస్థాయిలో నిర్వహించిన ఆటలపోటీల్లో వాలీబాల్ విభాగంలో లింగారావుపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు విజేతలుగా నిలి చారు. చిలకలూరిపేటలోని మున్సిపల్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి విడదల రజిని చేతులమీదుగా విజేతలైన విద్యార్థులకు కప్పు, రూ.500 చొప్పున అందజేశారు. **పిడుగురాళ్ల :**ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పాల్గొన్నారు. మొదటిగా మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే చేతుల మీదుగా 8వ తరగతి విద్యా ర్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. అనంతరం వైసిపి కార్యాలయంలో కేక్ కట్‌చేసి, రక్తదాన శిబిరాన్ని ప్రారం భించారు. జూలకల్లులో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభింపజేశారు

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
గురువారం 22 డిసెంబర్ 2022



జోసఫ్ రాజును సన్మానిస్తున్న ఉత్సవ కమిటీ బృందం

రంగస్థల కళాకారుడు జోసఫ్ రాజుకు సత్కారం

ప్రజాశక్తి -తెనాలి రూరల్

స్థానిక బోస్ రోడ్డులోని పెమ్మసాని థియేటర్లో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారథ్యంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలలో భాగంగా బుధవారం ఎన్టీఆర్ నటించిన వాడే వీడు చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. అలాగే కళాకారుల సత్కారాల పండుగలో భాగంగా పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ రంగస్థలం కళాకారుడు కంచర్ల జోసెఫ్ రాజును టిడిపి లీగల్ సెల్ నాయకులు మద్ది మల్లికార్జున రావు, బొంత వీరాంజనేయులు, ఈదర శ్రీనివాసరావు, కేసన కోటేశ్వరరావు సత్కరించారు.పెమ్మసాని పోతురాజు, డి భవాని, ఎం రాఘవరావు ,జగన్ పాల్గొన్నారు

టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శిగా ప్రేమ్‌కుమార్

ప్రజాశక్తి -మంగళగిరి

రాష్ట్ర టిడిపి క్రిస్టియన్ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శిగా మంగళగిరి బాప్టిస్ట్ పేటకు చెందిన పోలుమట్ల ప్రేమ్ కుమార్ నియమితులయ్యారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మంగళవారం ప్రకటించిన రాష్ట్ర కమిటీలో పోలుమట్ల స్థానం సంపాదించుకున్నారు. పోలుమట్ల పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేశారు. గతంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు, జిల్లా కార్యదర్శి, ఏఎంసి డైరెక్టర్ పదవులను సమర్థవంతంగా నిర్వహించి పార్టీలో మంచి పేరు సంపాదించుకున్నారు. పోలమట్ల నియామకం పట్ల పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

చేనేత కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యం

- జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశ క్తి- మంగళగిరి

చేనేత కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని మర్కెండేయ పద్మశాలియ కళ్యాణ మండపంలో సమగ్ర చేనేత క్లస్టర్ అభివృద్ధి పథకంలో భాగంగా మగ్గాలు , మగ్గాల ఉప కారణాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మగ్గం లేని చేనేత కార్మికుడు ఉండకూడదనే లక్ష్యంతో చేనేత కార్మికులను గుర్తించి వారికి మగ్గాలు అందించి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 50 ఏళ్ల వయసు పూర్తి అయిన చేనేత కార్మికులకు పెన్షన్లు , వైయస్సార్ నేతన్న నేస్తం పథకం క్రింద ప్రతి ఏడాది రూ.24 వేలు ఆర్థిక సాయం అందించడం జరుగుతున్నదన్నారు. చేనేతను అభివృద్ధి పరచి వాటిని లాభాల బాట పట్టించేందుకు జిల్లాలో ఏర్పాటు చేసిన ఎనిమిది క్లస్టర్లను మరింత అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. సమగ్ర చేనేత క్లస్టర్ అబివృద్ధి పథకం, జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం క్రింద 129 వ్యక్తిగత వర్క్ షెడ్ల నిర్మాణాలు రూ.1.10 కోట్లతో పనులు జరుగుతున్నట్లు తెలిపారు. మంగళగిరి పరిధిలోని 55 మంది చేనేత కార్మికులకు రూ.10.15 లక్షల విలువ కలిగిన ఫ్రేమ్ లూమ్స్, డోబీస్, షట్టేస్ పంపిణీ చేశామని తెలిపారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావులు మాట్లాడుతూ చేనేత కార్మికులలో సొంత మగ్గం లేని వారు ఉండకూడదని ప్రభుత్వం మగ్గాలు, ఉప కారణాలను అందిస్తున్నారని తెలిపారు. సమావేశం అనంతరం 55 మంది చేనేత కార్మికులకు రూ.10.15లక్షల విలువ గల మగ్గాలు, ఉప కరణాలను జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు అందించారు. అలాగే చేనేత పెన్షన్ పొందేందుకు అర్హత కలిగిన 15 మందికి పెన్షన్ సర్టిఫికేట్లను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత ,జౌళి శాఖ సహాయ సంచాలకులు వనజ, మంగళగిరి తహశీల్దార్ రామ్ ప్రసాద్, వీవర్స్ సెంటర్ సూపరింటెండెంట్ ఢిల్లీ బాబు, చేనేత కార్మికులు, లబ్దిదారులు పాల్గొన్నారు.



మగ్గాలు పంపిణీ చేస్తున్న కలెక్టర్ , ఎమ్మెల్సీ హనుమంతరావు

ఖాతాదారుల సేవే లక్ష్యం

పెదనందిపాడు రూరల్: తమ బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలందించటమే లక్ష్యంగా తమ సిబ్బంది కృషి చేస్తున్నారని చైతన్య గ్రామీణ గోదావరి బ్యాంక్ చైర్మన్ టీ కామేశ్వరరావు అన్నారు. బుధవారం పెదనందిపాడు శాఖను కాకుమాను రోడ్, ఆర్య వైశ్య కళ్యాణమండపం సమీపంలో విశాలమైన నూతన భవనంకు మార్చిన సందర్భంగా ఏర్పాటుచేసిన ఖాతాదారుల సమావేశంలో చైర్మన్ కామేశ్వరరావు మాట్లాడారు. సమావేశంలో పారిశ్రామికవేత్త డి. శేషగిరిరావు చుండూరి సాంబయ్య , రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగసంఘ సభ్యులు మాట్లాడుతూ పెదనందిపాడు శాఖను విశాలమైన నూతన భవనంలోనికి తీసుకురావటంపట్ల హర్షం వ్యక్తం చేసారు. నర్సరావుపేట విశ్రాంత రీజినల్ మేనేజర్ రఘురామయ్య గుంటూరు రీజియన్ స్టాఫ్ మేనేజర్ జి. సుబ్రహ్మణ్య కుమార్ బి. శ్రీనివాసరావు. సువర్ణరాజు సి.హెచ్. యామలయ్య, బ్యాంకు ప్లానింగ్ మేనేజర్ శ్రీ కె.ఆంజనేయులు, బ్రాంచ్ మేనేజర్ కె.వి. సంతోష్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చైర్మన్ కామేశ్వరరావు



పిజి విద్యార్థులకు ఉపకారవేతనాల పంపిణి

ప్రజాశక్తి- తాడేపల్లి రూరల్

కెఎల్ విశ్వవిద్యాలయంలో శాస్త్ర, సాంకేతిక విభాగాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసే విద్యార్థులకు ప్రతిభ ఆధారంగా ఉపకార వేతనాలను అందిస్తామని విశ్వవిద్యాలయ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్. వెంకట్రామ్ బుదవారం తెలిపారు. పరిశోధనారంగాన్ని ప్రోత్స హించడంలో భాగంగా విశ్వవిద్యాలయం ఈ ప్రోత్సాహక ఉపకార వేతనాలను అందిస్తోందని అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో 19 మంది విద్యార్థులు వందశాతం అందుకున్నారని తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు విశ్వవిద్యాలయంలో సంప్రదించాలని కోరారు. విద్యార్థులకు ఉపకార వేతనాల ధృవీకరణ పత్రాలను పీజీ డైరెక్టర్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, విద్యార్థి సంక్షేమ విభాగ డీన్ డాక్టర్ చప్పిడి హనుమంతరావులు బుదవారం అందజేశారు. మెరిట్ స్కాలర్షిప్ లు అందుకున్న విద్యార్థులందరిని విశ్వ విద్యాలయ ఉపకులపతి డాక్టర్ జి. పార్థ సారధి వర్మ, ప్రొ.విసి. డాక్టర్ ఎన్.వెంకరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ. జగదీశ్, వివిధ విభాగ అధిపతులు అభినందించారు . కార్యక్రమం లో పీజీ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ డాక్టర్ రవికుమార్ , డాక్టర్ మల్లేశ్వరి , డాక్టర్ నదీమ్ , డాక్టర్ జ్యోతి, డాక్టర్ దివాకర్ పాల్గొన్నారు .

ఘనంగా సిఎం జగన్ జన్మదినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సిఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు బుధవారం గుంటూరులోని వేర్వేరు ప్రాంతాల్లో ఘనంగా జరిగాయి. బృందావన్ గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి క్యాంపు కార్యాలయంలో వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. డిసిసిబి చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, డిప్యూటీ మేయర్ షేక్ సజీల,గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బృందా రవీంద్రనాథ్, గీతా మందిరం చైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక మాజేటి గురవయ్య హైస్కూలులో ఎమ్మెల్యే మద్దాలి గిరి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం జరిగింది. ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వర ప్రసాద్, మేయర్ కావటి మనోహర్ నాయుడు, ఎమ్మెల్యే ముస్తాఫా, డిప్యూటీ మేయర్లు డైమండ్ బాబు, సజీలా పాల్గొన్నారు. **ఏఎన్‌యు** :ః వర్సిటీలో బుధవారం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. డైకెమన్ ఆడిటోరియంలో నిర్వహించిన సమావేశంలో వీసీ ప్రొఫెసర్ రాజశేఖర్ పట్టేటి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ఆచార్య శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. విద్యార్థి సంఘ నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్ చేశారు. అనంతరం ప్లానిటేషన్ కార్యక్రమం నిర్వహించారు. అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొన్నారు. **గుంటూరు:**సిఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు బుధవారం స్థానిక 20 వ డివిజన్ సంపత్ నగర్‌లోని మేయర్ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నగర్ మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు కెక్ కట్ చేసి విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎన్ .వెంకట రమణ, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గులాం రసూల్, డివిజన్ అధ్యక్షులు కంతేటి శ్యాం శేకర్,ఖాజా మొహిద్దీన్, ముక్తుం బాషా, ఇంచార్జ్ టెంట్ హౌస్ బాబు, బి.సి నాయకులు పల్లపు దుర్గ ప్రసాద్, కవిత, ఫాతిమా, స్థానిక పెద్దలు తదితరు పాల్గొన్నారు.**బి.ఆర్ స్టేడియం వద్ద అన్నదానం** :స్థానిక బిఆర్ స్టేడియం వద్ద కార్పొరేటర్ మీరవాలి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో మేయర్ కావటి శివ నాగమనోహర్‌నాయుడు పాల్గొని పేదలకు అన్నదానం చేశారు.**ఏపిజిఇఏ ఆధ్వర్యంలో** :ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (384/2022) ఆధ్వర్యంలో గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి జన్మదిన పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పార్ష మధు, గుంటూరు జిల్లా కో-ఆర్డినేటర్ టాటా వెంకట సాయి మణికంతలు ప్రసంగించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, సందీప్, మహేష్, రూపేష్, కోటి, జాన్సన్, రవేంష్,సుధాకర్,శివ,సునీత,జ్యోతి,సౌజన్య, శాంతి,సుధారాణి, వసీమ, షేహనాజ్, డిప్యూటి మేయర్ షేక్ సజీల, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గులాం రసూల్, ప్రజలు పాల్గొన్నారు.**దుగ్గిరాల:** స్థానిక కొత్త మార్కెటింగ్ యాడ్ ఆవరణలో ఏర్పాటు చేసిన థాంక్యూ సీఎం సార్ కార్యక్రమంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావులు పాల్గొన్నారు. స్థానిక ఆలినగర్‌కు చెందిన పార్టీ మైనార్టీ సభ్యులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన 200 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు, స్థానికులు షేక్ నాగూర్ షేక్ బాజీ గాలం ఫణింద్ర షేక్ మస్తాన్ ఉమెన్ పాల్గొన్నారు.**మంగళగిరి:**రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావులు ప్రారంభించారు. రక్తదాన శిబిరం కన్వీనర్ పారేపల్లి మహేష్, కో -కన్వీనర్ మున్నంగి వివేకానంద రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు జీవీ రాంప్రసాద్, చైర్మన్ ఇసునూరి అనిల్ చక్రవర్తి, ట్రెజరర్ ఎస్ సిలార్, కార్యవర్గ సభ్యులు కే రూపస్, షేక్ సంధాని, పి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.**తుళ్లూరు:** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఉన్న బిఆర్ అంబేద్కర్ విగ్రహంకు వైసిపి నాయకులు పూలమాలలు వేశారు.అనంతరం కేక్ కట్ చేశారు.



పెదనందిపాడులో రక్తదానం శిబిరంలో ఎమ్మెల్యే సుచరిత



మేడికొండూరులో కేక్ కట్ చేస్తున్న నాయకులు



తాడేపల్లిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

కార్యక్రమంలో నాయకులు నాయుడు నాగేశ్వరరావు, బెజ్జం రాంబాబు, తోకల నాగేశ్వరరావు,కె బ్రహ్మ నాయుడు,ఆరేపల్లి జోజి, సుంకర శ్రీనివాసరావు,కె. అంద్రెప్ప పాల్గొన్నారు. తులసి థియేటర్ వద్ద ఎమ్మెల్యే శ్రీదేవి వై ఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద జరిగిన వేడుకలలో పాల్గొన్నారు. కేక్ కట్ చేశారు. **తెనాలి:**బాపట్ల జిల్లా చుండూరు మండలం యడ్లపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ, బైజ్యూస్ యాప్ ఆవిష్కరణలో పాల్గొనందుకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి పుష్పగుచ్చంతో తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెనాలి మున్సిపల్ వైస్ చైర్మన్ గుంటూరు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక 15వ వార్డు పార్టీ కార్యాలయంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో షేక్ సాయిబాబు, హరిదాసు గౌరీ శంకర్, ఎం.సుబ్రహ్మణ్యం, మన్నవ ప్రభాకర్ పాల్గొన్నారు. అలాగే కోర్టు భవనాల ప్రాంగణంలో న్యాయవాదులు కేక్ కట్ చేశారు. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు దాసరి శ్రీధర్, సీనియర్ న్యాయవాదులు గుమ్మడి రవి రాజు, పరిపూర్ణ రెడ్డి ,బేతాళ ప్రభాకర్ ,సురేష్ బాబు, సుధాకర్, రాజశేఖర్, ఎం.లాజరు ,రాజారావు పాల్గొన్నారు. పాదయాత్రలో చెప్పిన విధంగా జగన్ న్యాయవాదులకు రూ.100 కోట్లు నిధులు మంజూరు చేసి, జూనియర్ న్యాయవాదులకు లానేస్తం కింద నెలకు రూ. 5వేలు ఇవ్వటం పై వారు హర్షం వ్యక్తం చేశారు.**తాడేపల్లి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు తాడేపల్లి ప్యారీ కంపెనీ గేటు వద్ద కొత్తూరులో ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైసిపి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాలసోమిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.డేవిడ్‌రాజు, సోషల్ మీడియా ఇన్‌చార్జి వెంకటరామిరెడ్డి, ఎం.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక అంజిరెడ్డి భవన్‌లో జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ కె.మహాలక్ష్మి, వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, వైసిపి పట్టణ అధ్యక్షులు కేళి వెంకటేశ్వరరావు, ఎం.అంజిరెడ్డి, యు.కల్యాణ్ , పాల్గొన్నారు.**పెదనందిపాడు రూరల్.** : పత్తిపాడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ కాసిం పీరా(మేస్త్రి) ఆధ్వర్యంలో పెదనందిపాడు ఎస్సీ ఎస్టీ బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే సుచరిత సందర్శించారు. దాతలను అభినందించారు వసతి గృహంలో మొక్కలు నాటారు. అనంతరం సీఎం జన్మదినోత్సవ కేక్‌ను కట్ చేశారు. పేదలకు వస్త్రధాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదుపరి స్థానిక జడ్పీ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ట్యాబులు అందజేశారు. ఎంపీపీ హెప్సీబా ,ఉప ఎంపీపీ ఖాసింబి, ఎంపిటీసీ మాలతి ,తహశీల్దార్ మహబూబ్ సుభాని, ఇంచార్జ్ ఎంపీడీవో సాయి లీల, ఏవో సుధారాణి జిల్లా వక్స్ బోర్డ్ చైర్మన్ షేక్ జిలాని, రాష్ట్ర సంస్కృత కార్యదర్శి చెరుకూరి సాంబశివరావు, పద్మారావు, దుర్గాప్రసాద్‌లు పాల్గొన్నారు. **మేడికొండూరు** :ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్‌లు ఆధ్వర్యంలో సిఎం జగన్‌మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా కేకును కట్ చేశారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు, జడ్పిటిసి సభ్యులు కందుల సిద్ధయ్య మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల పక్షంగానే పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వప్న రాజేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాజి, ప్రచార కమిటీ అధ్యక్షుడు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కేకు కటింగ్ నిర్వహించారు. మైనారిటీ నాయకులు మస్తాన్ వలి, దర్గా మక్బుల్‌లు పాల్గొన్నారు.

చలపతి ఫార్మసిలో హృదయ స్పందనపై అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు



లాంలోని చలపతి ఫార్మసి కళాశాలలో బుధవారం సిపిఆర్ (కార్డియో పల్మనరి రిసస్‌టేషన్) హృదయ శ్వాసకోశ పునరజ్జీవనం, బిఎల్ఎస్ (బేసిక్ లైఫ్ సపోర్ట్) అనే అంశాలపై విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించినట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు తెలిపారు. గుంటూరు రమేశ్ హాస్పిటల్ జనరల్, ఎమర్జెన్సీ మెడిసిన్ డాక్టర్ షుకుర్ విచ్చేశారని, ' హాండ్స్ ఆన్ ట్రైనింగ్', అవగాహనా కార్యక్రమం నిర్వహించారని అన్నారు. ఈ సందర్భంగా షుకుర్ మాట్లాడుతూ ఒక వ్యక్తి యొక్క గుండె కొట్టుకోవడం స్తంభించినపుడు లేదా శ్వాస తీసుకోలేని స్థితిలో ఉన్నప్పుడు వెంటనే ఆ చర్యల పునరుద్ధరణకు చేసే అత్యవసర ప్రక్రియే సిపిఆర్ అని వివరించారు. కృత్రిమ నమూనాలపై ప్రయోగపూర్వకంగా చేయించి విద్యార్థులకు చెప్పారు. సిపిఆర్‌లో ఉండే వివిధ రకాల స్టెప్స్ ఆధారంగా ఆ వ్యక్తికి ఏవిధంగా మామూలు స్థితికి తీసుకురావచ్చో విశదీకరించారు. అంతేకాకుండా, యాంత్రిక వెంటిలేషన్‌ను ఏవిధంగా ఉపయోగించాలో వివరించారు.ఈ సందర్భంగా డాక్టర్ షుకుర్‌ని, వారి సిబ్బందిని అభినందించారు.

'హిందూ ఫార్మసి'లో క్యాంపస్ ఇంటర్వ్యూ

ప్రజాశక్తి-గుంటూరు



స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో అమెరికాకు చెందిన అక్విటి సొల్యూషన్స్ సంస్థ సికింద్రాబాద్ బ్రాంచ్ బుధవారం నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలకు విశేష స్పందన లభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు. ఈ విషయాన్ని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివిధ కళాశాలల నుంచి బి.ఫార్మసి/ఫార్మా.డి/ఎం.ఫార్మసి విద్యార్థులు 230 మంది హాజరయ్యారన్నారు. ఈ ఇంటర్వ్యూలో ఎంపిక చేసిన వారికి మేనేజ్‌మెంట్ పదిహేను రోజులలో జాబ్ ఆఫర్ పంపనున్నట్లు హెచ్.ఆర్.డి.మేనేజర్ తెపారు. సంస్థ ప్రతినిధులు ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ బి. సుబ్రహ్మణ్యశర్మ, హెచ్.ఆర్.సి.హెచ్ విజయ్ కుమార్, విద్యార్థులకు మెడికల్ స్క్రైబింగ్ ఉద్యోగం కోసం ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించారు. కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డా.ఎస్.మధుసూదనరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవికుమార్, ఓ.ఎస్.డి. డా.పి.సీతారామయ్య, ప్లేస్ మెంట్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ డి.బ్రహ్మశ్రీనివాసరావు పాల్గొన్నారు.

వక్తృత్వ పోటీల్లో 'శ్రీపూజిత' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు


మేయర్ నుండి బహుమతులు తీసుకుంటున్న విద్యార్థులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంస్థ నేషనల్ గ్రీన్ కోర్ కాప్స్ ఆధ్వర్యంలో నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ డే సందర్భంగా 'సహజశక్తి వనరుల వినియోగం'అనే అంశంపై నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో శ్రీపూజిత స్కూల్ విద్యార్థులు పతకాలు సాధించారు. విద్యార్థులు షేక్ షీమా ఫిర్దోజ్ స్వర్ణపతకం, ముక్తా స్నేహలత రజత పతకం, బి. శివకృష్ణ పవన్ కాంస్యపతకం సాధించారు. గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు చేతులమీదుగా వారు పతకాలను అందుకున్నారు. ఈ సంద ర్భంగా విజేతలైన విద్యార్థులను మేయర్, ఉమెన్స్ కాలేజీ పాలకవర్గం, శ్రీపూజిత స్కూల్ ప్రిన్సిపాల్ కంచర్ల పద్మావతి, స్కూల్ డైరెక్టర్ కంచర్ల హరి, వైస్ ప్రిన్సిపాల్ గోపినాథ్, ప్రధానోపాధ్యాయులు రవి అభినందించారు.



ప్రాంగణ ఎంపికల్లో 'చిప్స్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీకి చెందిన చేబ్రోలు హనుమయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల్ సైన్సెస్‌లో బెంగళూరుకు చెందిన ప్రముఖ మెడి అసిస్ట్ టిపిఎ ఇన్సూరెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫార్మసీ విద్యార్థులకుక్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ (ప్రాంగణ ఎంపిక) నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యదేవర విద్యాధర బుధవారం తెలిపారు. గుంటూరు, పరిసర ప్రాంత ఫార్మసి కళాశాలలకు చెందిన బి.ఫార్మసి, ఫార్మా డి విద్యార్థులు 126 మంది పాల్గొనగా, అందులో 25 మంది సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన మెడి అసిస్ట్‌కు చెందిన బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌లలోని కేంద్రాల్లో వారి విధులు నిర్వహించాల్సి ఉంటుందని, వీరి వార్షిక వేతనం రూ.2,60,000 అని వివరించారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, కార్యదర్శి డాక్టర్ సిఎన్ శ్రీనివాస్, కళాశాల కోశాధికారి రాయపాటి గోపాలకృష్ణ అభినందించారు.

వివిఐటిలో ప్రారంభమైన యువజనోత్సవాలు

ప్రజాశక్తి - తెనాలి

వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వివిఐటి) కళాశాలలో నంబూరులో బుధవారం జాతీయ స్థాయి యువజనోత్సవం వివా వివిఐటి 2022-23 అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోటీలను ప్రారంభించారు. ఆజాదికా అమృత మహోత్సవ్ నినాదం ప్రతిబింబించేలా కళాశాల ప్రాంగణమంతా జాతీయ జెండాలు రెపరెపలాడాయి. కళాశాల ప్రాంగణంలో ఇండియా గేట్, ఐఎన్ఎస్ విక్రాంత్ వంటి ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దేశం కోసం అమరులైన స్వాతంత్ర సమరయోధుల చిత్రాలను ప్రదర్శనగా ఉంచారు. ఆయా ప్రదర్శనల వద్ద విద్యార్థులు సెల్ఫీలతో సందడి చేశారు. యువజనోత్సవాలలో 78 అంశాలలో పోటీలను నిర్వహించగా దాదాపు నాలుగు వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. తొలిరోజు కార్యక్రమాలలో లక్కిరెడ్డి బాలిరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపల్ డాక్టర్ అప్పారావు, మిట్టపల్లి


రన్నింగ్ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు

విద్యాసంస్థల అధినేత ఎం.వి కోటేశ్వరరావు, ఐఇసియు సభ్యుడు దండు రామరాజు విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసి, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక అంశాలు, క్రీడలలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వై మల్లికార్జున రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ వైవిఎస్ఎస్వి ప్రసాదరావు, డీన్ ఆఫ్ అకడమిక్స్ డాక్టర్ కే గిరిబాబు, డీన్ ఆఫ్ అడ్మిన్ డాక్టర్ ఎన్ కుమారస్వామి, అధ్యాపకులు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.


జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్


త్రోబాల్ ఆటలో విద్యార్థినులు

జాతీయస్థాయి పోటీలకు 'భాష్యం' విద్యార్థులు

ప్రజాశక్తి-గుంటూరు

తమ విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల్లోనూ ఉత్తమ ప్రతిభ చాటుతున్నారని భాష్యం విద్యా సంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. వెస్ట్‌గోదావరి, శ్రీకాకుళం జిల్లా పాతపట్టణం మండలంలోని కొరసవాడ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఈ నెల 17వ తేదీ నుండి 19 వరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సాఫ్ట్ టెన్నిస్ పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. అండర్-14 విభాగంలో తమ విద్యా సంస్థలో 8వ తరగతి చదువుతున్న షేక్ అఖియార్ అహ్మద్ టీమ్ ఈవెంట్‌లో మొదటిస్థానం, వ్యక్తిగతంగా 5వ స్థానం సాధించి జాతీయస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. అండర్-17 విభాగంలో 10వ తరగతి విద్యార్థులు యాళ్ల తేజిత్,షేక్ అబ్రార్ అహ్మద్‌లు టీమ్ ఈవెంట్‌లో ప్రథమస్థానం, వ్యక్తిగతంగా ద్వితీయ స్థానం, అబ్రార్ అహ్మద్ తృతీయస్థానం సాధించి జాతీయస్థాయికి ఎంపికైనట్లు వివరించారు. అలాగే, ఈ నెల 10వ తేదీ నుంచి 11 వరకు ఏలూరులో జరిగిన 7వ సబ్ జూనియర్, జూనియర్ వింటర్ ఆక్వాటిక్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఆక్వాటిక్ చాంపియన్‌షిప్ స్టేట్ లెవెల్ ఈత పోటీల్లో భాష్యం బ్లూమ్స్ విద్యార్థి ఎస్.కార్తికేయ, 200 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ విభాగంలో



ప్రథమస్థానంలోనిలిచి బంగారుపతకం, 100 మీటర్లు, 50 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచి రెండు రజతపతకాలను కైవసం చేసుకున్నట్లు రామకృష్ణ తెలిపారు. తమ సంస్థల విద్యార్థులు విద్యతో పాటు ఆటల్లోనూ అందరికంటే మిన్నగా రాణించడం తనకు వ్యక్తిగతంగా ఎంతో ఆనందంగా ఉందంటూ హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరెన్నో గొప్ప పతకాలు సాధించాలని, వారి తల్లిదండ్రులకు , విద్యాసంస్థలకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు.

కలెక్టరేట్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు

పాల్గొన్న జిల్లా కలెక్టరు, ప్రజా ప్రతినిధులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



గుంటూరు కలెక్టరేట్‌లో బుధవారం సాయంత్రం సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. జిల్లా మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో శంకర్ హాలులో జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్య వరప్రసాద్, ఎమ్మెల్సీలు కే. ఎస్. లక్ష్మణ రావు, లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, జాయింట్ కలెక్టర్ జి. రాజ కుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, రాష్ట్ర సమాచార కమిషనర్ పి. శామ్యూల్ జోనాథన్, డిసిసి బ్యాంక్ ఛైర్మన్ రాతంశెట్టి సీతారామంజనేయులు, గుంటూరు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ సజీలా తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది ఆరాధించే ఏసు ప్రభువు ప్రభోదాలు ప్రపంచాన్ని ప్రభావితం చేశాయన్నారు. ఆయన ప్రభోదనలు సన్మార్గాన్ని సూచిస్తాయన్నారు. చర్చిల నిర్మాణాలతో పాటు చర్చిల మరమ్మత్తుల ప్రతిపాదనలపై కార్యాచరణ చేపడుతున్నామన్నారు. గుంటూరు నగరంలో రూ.10 కోట్లతో చర్చి భవన నిర్మాణం త్వరలో పూర్తి చేసుకుంటుందన్నారు. ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ ఏసు ప్రభువు పేదల పాకలో ఎందుకు పుట్టాడు అని ఆలోచిస్తే ఆయన పేదలకు ప్రతినిధిగా పుట్టాడు అని అనుకుంటున్నానన్నారు. ఏసు ప్రభువు జననంపై వ్రాసిన గుర్రం జాషువా సాహిత్యం లోని అంశాలను వివరించారు. గుర్రం జాషువా సాహిత్యంపై ఒక కవి సమ్మేళనాన్ని కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుందని జిల్లా కలెక్టర్‌ని కోరారు. జాషువా సాహిత్య పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ కు అందించారు. శాసన మండలి సభ్యులు కే. ఎస్. లక్ష్మణ రావు మాట్లాడుతూ 2020 -21 లో వచ్చిన కరోనా మహమ్మారి వలన ఆత్మీయులు చాలా మంది మరణించారని ఆవేదన వెలిబుచ్చారు. ప్రపంచం శాంతిగా ఉండాలని కోరుకుంటున్నానన్నారు. ప్రపంచాలో ఉన్న జనాభా 8 వందల కోట్ల జనాభాలో సుమారు 4 వందల కోట్ల మంది క్రిస్టియన్లు ఉన్నారన్నారు. శాసన మండలి సభ్యులు లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ ఏసు ప్రభువు ఒక కులానికి, మతానికి, ప్రాంతానికి చెందిన వాడు కాదన్నారు. మహమ్మద్ ముస్తఫా మాట్లాడుతూ తల్లి తండ్రులను అభిమానించని, ప్రేమించని వారు భగవంతును ఆశీస్సులు పొందలేరన్నారు. బైబిల్ సోసైటీ ఆఫ్ ఇండియా ఆగ్జలరీ సెక్రటరీ కె జాన్ విక్రమ్, రెవ. రూజువెల్ట్, రెవ. కె శ్యామ్సన్ రాబర్ట్స్, రెవ. పరిశుద్ధారావు, రెవ. జాన్ బాబు ఏసు క్రీస్తు జనన విశేషాలు తెలుపుతూ ప్రార్ధనలు చేశారు. బైబిల్ సోసైటీ ఆఫ్ ఇండియా వారు రూపొందించిన 2023 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కోశారు. జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖరరావు, డిఆర్‌డిఏ పిడి హరిహరనాథ్, పంచాయితీ రాజ్ ఎస్ఈ బ్రహ్మయ్య.కపా మినీస్ట్రీస్ బ్రదర్ మాథ్యూస్, సాల్వేషన్ ఆర్మీ మేజర్ శ్యామ్‌సన్ పాల్గొన్నారు.